


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శనివారం
01-02-2025
పేజీలు 12


# అరకులోయలో చలి ఉత్సవాలు ప్రారంభం



**అరకులోయ, జనవరి 31, మేజర్‌న్యూస్**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అందచందాల అరకు లోయలో చలి పేరిట ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి అట్టహాసంగా ప్రారంభమైన అరకు చలి ఉత్సవాలు రెండవ తేదీ ఆదివారం వరకు జరుగుతాయి. వరుసగా మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహిస్తున్న చలి పండుగను గిరిజన సాంప్రదాయ డోలును మ్రోగించి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు. 2020వ సంవత్సరంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చివరగా అరకు ఉత్సవాలు జరిగాయి. 5 సంవత్సరాల తరువాత మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం చలి పేరుతో అరకు లోయ ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఎముకలు కొరకే చలిగాలులు, దట్టంగా కురుస్తున్న పొగ మంచు మధ్య అరకు రైల్వే స్టేషన్ నుండి ఉత్సవ్ వేదిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు ఫైవ్ కే మారథన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మారథన్ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మారథన్ కార్యక్రమంలో విజయం సాధించిన వారందరికీ జిల్లా కలెక్టర్ మోడల్స్ అందజేశారు. మత్తు పదార్థాలకు మిగతా 2లో





# నేటి నుంచి అమలులోకి
# పెరిగిన భూముల ధరలు

## పది నుంచి 20% పెరిగిన ధరలు

## అశాస్త్రీయంగా పెరిగిన ధరల క్రమబద్ధీకరణ



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలను ప్రభుత్వం సవరించింది. ఈ ధరలు శనివారం నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పుడున్న భూములు ధరలు కొన్నిచోట్ల పది నుంచి 20 శాతం పెరగా, మరికొన్ని చోట్ల అశాస్త్రీయంగా పెరిగిన ధరలను క్రమబద్ధీకరించారు. దీంతోపాటు నిర్మాణాల విలువలను కూడా ప్రభుత్వం పెంచింది. ఇవన్నీ శనివారం నుంచి అమలులోకి రానున్నాయి. భూముల ధరలు పెరుగుతాయన్న సమాచారంతో ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ల కోసం అధిక సంఖ్యలో జనం క్యూ కట్టారు. గడిచిన మూడు రోజులుగా సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో సాధారణ రోజుల్లో కన్నా రెట్టింపు రిజిస్ట్రేషన్లు జరిగాయి. గురువారం అయితే బాగా పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్ లో ప్రక్రియ కొనసాగిందంటే ఈ తాకిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగడంతో సర్వర్లు మొరాయించాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుంటూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించేయి. విశాఖ నగరంలో నివాస భవనాలు రిజిస్ట్రేషన్ల విలువల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. అపార్ట్మెంట్లలో ఫ్లోర్లు వారీగా వేటలను పెంచారు. గ్రౌండ్ ఫ్లోర్ చదరపు అడుగుకు 1,490 రూపాయలు, ఫస్ట్ ఫ్లోర్ కు 1370 రూపాయలు, సెకండ్ ఫ్లోర్ కు 900 రూపాయల చొప్పున పెంచారు. వాణిజ్య విభాగంలో గ్రౌండ్ ఫ్లోర్ కి 1800 రూపాయలు, ఫస్ట్ ఫ్లోర్ కి 1540, సెకండ్ ఫ్లోర్ కి 1060 రూపాయలు చొప్పున నిర్ణయించారు. విశాఖ నగరంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో భూముల విలువలు గడనీయంగా పెరిగాయి. ఋషికొండలో చదరపు గజం 37 వేల రూపాయలు, ఎంవిపి కాలనీలో 75 వేల రూపాయలు, వాల్తేర్ మెయిన్‌రోడ్‌లో లక్ష రూపాయలు, ఆరిలోవలో 50,000, అక్కయ్యపాలెంలో 78,000 ద్వారకా నగర్ లో 1,12,000, దొండపర్తిలో 62,000, మధురవాడలో 54, 000, కొమ్మాదిలో 21,000, కృష్ణ కాలేజీ రోడ్లో 60,000, సిరిపురంలో లక్ష రూపాయలు, మురళినగర్‌లో 67,000లు, తాటిచెట్లపాలెంలో 71, 000, సీతమ్మధారలో 84,000, సీతంపేటలో 83,000, గాజువాకలో 32000, అల్లిపురంలో 55,000, ఎండాడలో 37,000, సీతంపేటలో 1,20,000 రూపాయలుగా నిర్ణయించారు. ఇక అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల విషయానికొస్తే ఇక్కడ గరిష్టంగా 34 శాతం కనిష్టంగా 23 శాతం ధరలు పెరిగాయి. నక్కపల్లి మండలానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలిరా వస్తున్న నేపథ్యంలో అక్కడి భూముల ధరలు గడనీయంగా పెరిగాయి. కోటవురట్లలో భూముల ధరలు కాస్త తగ్గాయి అల్లూరి జిల్లాలో, అల్లూరి జిల్లాలో 15 నుంచి 20 శాతం మాత్రమే భూముల ధరలు పెరిగాయి. దీనిపై విశాఖ జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు మాట్లాడుతూ భూముల విలువలను వాస్తవికతకు దగ్గరగా రూపొందించామని, అవి శనివారం నుంచి అమలులోకి వస్తాయన్నారు. జిల్లాలో భూముల ధరలు మూడు శాతం నుంచి 15 శాతం వరకు పెరిగాయని, కొన్ని ప్రాంతాల్లో అసలు మార్పులే చేయలేదన్నారు. ఎక్కడైతే ఎక్కువ అభివృద్ధి జరగడానికి అవకాశం ఉందో అక్కడే విలువలు పెంచామని చెప్పారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో ఫెయిల్

## మాజీ మంత్రులు బొత్స, అంబటి



**అనకాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. కాశీంకోట లోని శుక్రవారం ద వైబ్ కన్వెన్షన్ హాల్లో అనకాపల్లి పార్లమెంటరీ వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎనిమిది మాసాలకే కూటమి ప్రభుత్వం కుళ్ళిపోయిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఇస్తానని విద్యార్థులను తల్లులను మోసం చేశాడని అన్నారు. అలాగే గతంలో 2014 ఎన్నికలలో రుణమాఫీ చేస్తానని మహిళలను ఆశపెట్టి నిరాశపరచాడని విమర్శించారు. చంద్రబాబు పాలనలో 8 నెలలకి లక్ష కోట్లు అప్పు చేశాడని, పింఛను, ఒక సిలిండర్ తప్ప రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేదన్నారు. రాష్ట్రంలో 420 ఎవరైనా ఉన్నారంటే ఒక చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు. టీచర్లకు సిపిఎస్ ఇస్తానని నమ్మించి గొంతు కోశాడన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత చేయలేనని చేతులెత్తేసారని ఎద్దేవా చేశారు. నారా లోకేష్ సూట్ కేసులు తీసుకోవడానికే గాని రాజకీయాలకు పనికిరాడని అన్నారు. 8 నెలలకే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. వైసిపి పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేస్తే మళ్లీ జగన్ను ముఖ్యమంత్రి చేయాలని ధ్యేయంతో పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు చెప్పారు. వైసిపి కార్యకర్తలను కూటమి నాయకులు ఇబ్బంది పెడుతున్నారని, వైసీపీ కార్యకర్తలకు వైసీపీ అధినాయకత్వం మిగతా 2లో

# బీజేపీ చెబుతున్న వికసిత్ భారత్ ఎక్కడ?

## మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు -ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ -మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచార ఉద్యమం :సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్**

కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని.., దీనికోసం వామపక్ష, లౌకిక పార్టీలతో కలిసి పనిచేస్తామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా తెలిపారు. విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై.. భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తామని, దీంట్లో భాగంగా జాతాలు, ప్రదర్శనలు, సభలు, సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. దేశంలో ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే కేంద్రంలో బిజెపిని అధికారం నుంచి గద్దె దించాలని అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలో డిసెంబర్ 24, 25 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని, దీనికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులను ఆహ్వానిస్తామని మిగతా 2లో



# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జనవరి 31, మేజర్ న్యూస్ :**

ఇంటర్ మీడియట్, ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై తమ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో శుక్రవారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇంటర్ అర్హతా పరీక్షలు శని, సోమవారాల్లో జరుగుతాయని, ఫిబవరి 10 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయని ఆర్ఐఓ మజ్జి ఆదినారాయణ తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు, మిగతా 2లో

# స్టీల్ ప్లాంట్‌పై చంద్రబాబు లోకేష్ నిబద్ధతకు
# ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రశంసలు



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్**

స్టీల్ ప్లాంట్ కు జవసత్వాలు నింపాలని, ప్లాంట్ మళ్ళీ తలెత్తుకునేలా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, యువ నాయకుడు లోకేష్ చూపిన నిబద్ధత తనను ఎంతగానో ఆకట్టుకుందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి చెప్పారు. వీరిద్దరూ పలు సందర్భాల్లో ఢిల్లీకి వచ్చినప్పుడల్లా స్టీల్ ప్లాంట్ ని ఆదుకోవాలని చెప్పేవారని అన్నారు. లోకేష్ కూడా ఢిల్లీ వచ్చినప్పుడు స్టీల్ ప్లాంట్ ను ఉన్నత స్థాయిలో చూడాలన్నది తన తండ్రి లక్ష్యమని, అది కార్యకర్తలు దాల్చిన చేయాలని కోరినట్టు కుమారస్వామి వెల్లడించారు. వీరిద్దరి చొరవ చూసి తాను ప్రధాని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ పై చర్చించానని, వారు దీనిపై సుముఖంగా ఉండటంతో ప్లాంట్ ను సందర్శిం చామని ఆయన వెల్లడిం చారు. స్టీల్ ప్లాంట్ కు మంచి రోజులు వచ్చాయి అంటే దాని వెనుక చంద్రబాబు లోకేష్ కృషి ప్రశంసనీయమవుతుందని కుమారస్వామి పేర్కొన్నారు.

# గాంధీనగరం హాస్టల్లో టెంట్‌లోనే వసతి

## ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్లో దారుణం -మరమ్మతులు నెపంతో హాస్టల్ మేడపై టెంట్లలో నిద్రాహారాలు -సర్వ శిక్షా అభియాన్ నిధులతో మరమ్మతులు -ప్రత్యామ్నాయం లేకుండా మరమ్మతులు ఎంటో?



**అనకాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:**

జిల్లా కేంద్రంలోనే సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులకి దారుణమైన పరిస్థితి నెలకొంది. గాంధీనగరం ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు సుమారు వారం, పది రోజులుగా విద్యార్థులకు నరకం చూపి స్తున్నారు వార్డెన్ రామయ్య. సర్వ శిక్షా అభియాన్ నిధులు రూ.37 లక్షలతో హాస్టల్ మరమ్మతులను చేపడుతున్నారు. హాస్టల్ కు తలుపులు, కిటికీలు, విద్యుత్, ప్లంబింగ్, ఫ్లోర్ టైల్స్, మరుగుదొడ్లు ఇలా పలు మరమ్మతులు నిర్వహిస్తున్నారు. పనులు ప్రారంభించి ఇప్పటికే వారం, పది రోజులు కావస్తున్నా సదరు మరమ్మతు పనులు పూర్తి అయ్యే సరికి మరో మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందని అంచనా ఉంది.

**హాస్టల్ లో విద్యార్థులిలా...**

గాంధీనగరం ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు సుమారు 93 మంది మిగతా 2లో





# అరకులోయలో చలి ఉత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా చేపట్టిన మినీ మారథన్‌లో పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన లిట్టిగూడ గ్రామ గిరిజన బాలిక కొర్ర జీవనతాన్య మొదటి స్థానంలో నిలిచి బహుమతిని అందుకున్నారు. ఈ బాలికను అల్లూరి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ అభినందించారు. ఫైవ్ కే మారథన్ కార్యక్రమంలో పర్యాటకులు, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారులు, ప్రజా సంఘాల నిర్వాహకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కళాకారులు, పాత్రికేయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చలి పండుగలలో భాగంగా ఉత్సవ్ వేదిక వద్ద ఎనిమిది రాష్ట్రాలకు చెందిన కళాకారులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలకు సంబంధించిన ప్రదర్శనలు ఇచ్చారు. అదేవిధంగా వివిధ రకాల సాస్కృతిక కార్యక్రమాలుఏర్పాటు చేశారు. ఈ వినోద భరిత కార్యకలాపాలన్నీ వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్, హెలికాప్టర్ జాయ్ రైడ్, విభిన్న స్టాల్స్, పుష్ప ప్రదర్శన వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొమ్ము నృత్యాలు, కోలాటం, తప్పెట గుళ్ళు ఇలా అనేక గిరిజన సాంప్రదాయ నృత్యాలు చూపరులను కనువిందు చేశాయి. ఉత్రుతలూగించే కార్యక్రమాలలో ఐఏఎస్ అధికారులతోపాటు స్థానికులు, విద్యార్థులు వ్యాపారులు ఆనందంతో నృత్యాలు చేసి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అరకు చలి ఉత్సవ్ ప్రారంభకులు, అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ పర్యాటకాన్ని మరింతగా ప్రమోట్ చేసేందుకు అరకు ఫెస్ట్ నిర్వహిస్తున్నా మన్నారు. చలి పేరుతో నిర్వహిస్తున్న ఉత్సవాల ద్వారా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలను బాహ్య ప్రపంచానికి చాటి చెబుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఉత్సవ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని అల్లూరి జిల్లా కలెక్టర్ చెప్పారు.










## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

దన్నుగా ఉంటాదని, ఎవరు భయపడవద్దని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మసాలా భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదిప్ రాజ్, కంబాల జోగులు, నాయకులు బొడ్డేడ ప్రసాద్, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగరం హాస్టల్లో టెంట్‌లోనే వసతి

(మొదటి పేజీ తరువాయి)



విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఇంటర్మీడియట్ 18, ఐటీఐ 21, డిగ్రీ 29, డిప్లొమా 17, ఇంజనీరింగ్ 6, పీజీ 2 వెరసి 93 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుత హాజరు 60 వరకు ఉంటుందని ఇటీవల సంక్రాంతి పండుగ సెలవుల కారణంగా చాలా మంది ఇంకా రావాల్సి ఉందని వార్డెన్ రామయ్య తెలిపారు.

**దుమ్ము...ధూళితో....**

హాస్టల్ మరమత్తులు కారణంగా పూర్తిగా దుమ్ము, ధూళితో హాస్టల్ ఆవరణం అంతా నిండిపోయింది. హాస్టల్ ఆవరణంలో ఎక్కడ నిల్చున్నా బూడిద ఎగసి పడుతున్నది. అయినా సదరు విద్యార్థులు గత్యంతరం లేక ఇంత చలికాలంలో కూడా మేడమీద టెంట్ కింద నిద్రిస్తున్నారు. పగటి పూట కాలేజీలకు వెళ్ళినా రాత్రి పూట మాత్రం మేడ మీద నిద్రపోవాల్సిన దయనీయ స్థితిలో విద్యార్థులు ఉండాల్సి వస్తుంది.

**టెంట్ నీడలోనే వసతి...**

హాస్టల్ మరమ్మతుల కారణంగా మొత్తం బాయ్స్ అందరూ కూడా మేడ మీద ఏర్పాటు చేసిన టెంట్ నీడలోనే నిద్రపోవాల్సి వస్తుంది. తినే తిండి కూడా అదే టెంట్ నీడలో చేసేసి అక్కడే నిద్రపోవాల్సి ఉంటుంది. ఒక పక్క చలి మరో పక్క దోమలతో ప్రతి రోజూ చచ్చి బతుకుతున్నామని, ఇరుకైన తప్పడం లేదని, విద్యార్థుల సంక్షేమాన్ని ఇటు ప్రభుత్వం, ఆటు పాలకులు పట్టించుకోవడం లేదని గాలికొదిలేసారని ఇక్కడి విద్యార్థులు ఆరోపిస్తున్నారు.



**మెట్లు లేకుండా నిచ్చెనెక్కి...**

కనీసం మేడ మీద ఎక్కేందుకు మెట్లు కూడా లేకుండా ఉంది. ఒక ఇనుప నిచ్చెన సహాయంతో మేడ ఎక్కిదిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు అనేది జిల్లా సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు వివరించవలసి ఉంది.

**మరమ్మత్తుల్లో మరుగుదొడ్లు**

హాస్టల్ ప్రాంగణంలోని ఉన్న 10 మరుగు 6 స్నాన గదులు వెరసి 16 మరుగుదొడ్లు ఉండగా మరమ్మత్తులు నెపంతో అన్నింటికీ స్లాబుల్ని తీసేసి మళ్ళీ నిర్మించేస్తున్నారు. అంటే మళ్ళీ కట్టినట్లా లేక మరమ్మతులు చేసి డబ్బు కాజేసినట్లా అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు ప్రత్యామ్నాయం చూపాల్సిందిగా విద్యార్థులు కోరుతున్నారు.

## బీజేపీ చెబుతున్న వికసిత్ భారత్ ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. బిజెపి చెపుతున్న వికసిత భారత్ ఎక్కడా కనిపించడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ల సేవలో మునిగితేలుతోందని కార్పొరేట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రైతు ప్రయోజనాలకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు మంచి ఉందని.. దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై పార్లమెంటులో హోం మంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించామని, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 31న వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించాయని అయినా ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై నోరు ఎత్తడం లేదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగఢ్ లో నిర్వహించనునట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం సొంత గనులు ఇస్తామని కేంద్రం చెప్పలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపించలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యం విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ మైనారిటీలను రెండో శ్రేణి పౌరులుగా చూస్తోందని విమర్శించారు. పార్టీ శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం డిసెంబర్ 26న ఖమ్మంలోనూ, డిసెంబర్ 24, 25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సదస్సు లు జరపాలని కార్యవర్గ సమావేశం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాల విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలు వరకు జరుగుతాయని చెప్పారు. ఒకేషనల్ కోర్సు పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 1 నుంచి నిర్వహిస్తారని చెప్పారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 41,270 మంది హాజరు కానున్నారని, వీరిలో 35,253 మంది సాధారణ ఇంటర్, 6017 మంది ఒకేషనల్ ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. మొదటి సంవత్సర పరీక్షలకు 20902 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 20368 మొత్తం హాజరవుతారని చెప్పారు. సాధారణ ఇంటర్ పరీక్షల కోసం 93, ఒకేషనల్ పరీక్షలకు కోసం 38 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 793 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, మార్చి 3వ తేదినుంచి 15వ తేదీ వరకు జరిగే ఎపి ఓపెన్‌స్కూల్ ఇంటర్ పరీక్షలకు 1313 మంది విద్యార్థులు హాజరవుతారని, వీరిలో 1087 మంది రెగ్యులర్, 226 మంది ప్రయివేటు విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వీరికోసం జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 60 మంది ఇన్విజిలేటర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, జెరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పా టు చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేటట్టేగా, శతశాతం ఉత్తీర్ణ త సాధించాలని సూచించారు. ప్రీఫైనల్ పరీక్షలో ఫెయిలైన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారంతా ఉత్తీర్ణులయ్యేటట్టుగా చదివించాలని ఆదేశించారు. అలాగే ఎంతోమంది వివిధ కారణాలతో చదువు అర్థాంతరంగా ఆపివేసిన వారు వివిధ రంగాల్లో ఉన్నారని, వారిని ఓపెన్ స్కూల్లో చేర్పించి, విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఎంఅండ్‌హెచ్ఓ జీవనరాణి, మున్సిపల్ కమిషనర్లు, డిఈసిలు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్

### రాజకీయ పార్టీలు మోడల్ కోడ్‌ను పాటించాలి
### :జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం బ్యూరో, జనవరి 31, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం ఎం.ఎల్.సి ఎన్నిక కోసం ఈ నెల 29 న షెడ్యూల్ వెలువడినందున ఆ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ ఎన్నిక కోసం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, విశాఖపట్నం శ్రీకాకుళం, విజయనగరం మన్యం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్ జిల్లాల డి.ఆర్.ఓ లు సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి 3 న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని , నామినేషన్ల స్వీకరణకు ఫిబ్రవరి 10 వ తేదీ ఆఖరు తేదీయని, 11 న స్క్రూటినీ, 13 న ఉపసంహరణ కు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 27 న ఎన్నిక ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుందని ఓట్ల లెక్కింపు మార్చ్ 3 న ఉంటుందని, మార్చి 8 లోపల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసారు. జిల్లాలో 29 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ప్రతి మండలం లో ఒక పోలింగ్ కేంద్రం ఉందని, విజయనగరం లో 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో 4937 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వారిలో 3100 మంది పురుషులు కాగా 1837 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎం.ఎల్.సి ఎన్నిక పై శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ పలు అంశాలను వివరించారు. ఎన్నికల కోడ్ సాధారణ ఎన్నికలకు ఉన్నట్లే ఉంటుందని, పొలిటికల్ ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు ఉండకూడదని, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్షి లు తొలగించాలని తెలిపారు. మోడల్ కోడ్ అమలు కోసం 27 ఎం.సి.సి బృందాలు , 27 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పని చేస్తాయని తెలిపారు. జిల్లా పరిషత్ సి.ఈ.ఓ ఎం.సి.సి నోడల్ అధికరికా వ్యవహరిస్తారని తెలిపారు. నామినేషన్ వేయునపుడు అభ్యర్థి తో పాటు మరో నలుగురు వ్యక్తులు హాజరు కావచ్చునని స్పష్టం తెలిపారు. అలాగే రిటర్నింగ్ అధ్దికరికి 100 మీటర్ల దూరం లో మూడు వాహనాలను అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్లను ఫిబ్రవరి 3 నుండి 10 వ తేదీ వరకు పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ను దృష్టి పెట్టుకొని వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, ఆంఆద్మీ, బహుజన్ సమాజ్, భారతీయ జనతా పార్టీ, సి.పి.ఐ, కాంగ్రెస్, తెలుగు దేశం, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మకు అమృత ఆహారం పౌష్టికాహార కిట్లు పంపిణీ

పాచిపెంట, జనవరి 31, మేజర్ న్యూస్:

పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లాలో గర్భిణీ లలో రక్తహీనతను నివారించేందుకు భాగంగా అమ్మకు అమృత ఆహారం అనే పేరుతో పౌష్టికాహార కిట్లును పంపిణీ చేయడం జరిగిందని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బొత్స అనంతలక్ష్మి తెలిపారు. ఈ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీడీవో బి వి జె పాత్రో తో పౌష్టికాహార కిట్లను గర్భిణీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో హెచ్ బి లెవెల్స్ తక్కువ ఉన్న 101 గర్భిణీలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వారికి సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలకు ఎంపీడీవో చేతుల మీదుగా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇట్లు యొక్క ఆవశ్యకతను తెలియజేసి గర్భిణీలు ఏ విధంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ప్రభుత్వం పంపిణీ చేసిన పౌష్టికాహార కిట్లలో ఒక వేరుశెనగ చెక్కి మరియు రెండు అవిసె చెక్కిలు తొమ్మిది రకాల చిరుధాన్యాలతో చేసిన బిస్కెట్లు, నాలుగు మ్యాంగో బైట్స్, ఐదు రకాల బెల్లం తో తయారు చేసిన జొన్న ఉండలు, చెక్కులు ఇలా ఏడు రకాలు పౌష్టికాహార పదార్థాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మరియు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్:

కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినం సందర్భంగా ఈరోజు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి దయ వల్లే నేను ఈరోజు ఇంత గొప్ప స్థానం లో ఉన్నాను అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడింది అని నమ్మేటటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. దేశ వ్యాప్తంగా చూస్తే ఆర్య వైశ్యులు సంఘం ఎక్కడ ఉంటే అక్కడ భక్తి మరియు క్రమశిక్షణ ఉంటాది అని చెప్పారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ సంభవామి యుగే యూగే అమ్మవారి ఈ రాష్ట్రంలోని ప్రజలకు మంచి జరగాలని కటాక్షించారు కాబట్టే మంచి ప్రభుత్వం వచింది అని నేను నమ్ముతున్నాను అన్నారు. అలానే ఒక రాష్ట్ర పండగ ఈ వాసు వాసవి అమ్మవారి దినోత్సవాలు జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలానే ముఖ్యమంత్రి స్వయంగా పెనుకొండ వెళ్లి అమ్మవారి సమీక్షంలో ఉండి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడిని అభినందించిన పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :



పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన ద్వారపురెడ్డి శ్రీనివాసరావును ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువ కప్పి, స్వీట్లు తినిపించి అభినందించారు. దీంతోపాటు మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన వారిని కూడా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా దావోస్ పర్యటనలో పాల్గొని విజయవంతంగా పర్యటన పూర్తి చేసుకున్న ఎమ్మెల్యేని కూడా జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసరావు అభినందించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సంజీవినాయుడు, పార్వతీపురం టౌన్ ప్రెసిడెంట్ వలిరెడ్డి పార్వతి, రూరల్ ప్రెసిడెంట్ బేతనాగభూషణరావు, సుందర ఆనంద్, కనకరాజు, శంకరరావు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మసిలామణి సేవలు మహోన్నతం..!
### ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్



ఉద్యోగుల సేవలను సంస్థ గుర్తుంచుకుం టుందని ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ అన్నారు. సీజీఎం ఎస్. మసిలామణి పదవీ విరమణ సందర్భంగా కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధీర్ఘ కాలం ఈపీడీసీఎల్‌కు సేవలందిం చిన విశిష్ట వ్యక్తుల జాబితాలో మసిలామణి చేరారని అభినందించారు. శేష జీవితంలో కూడా అయన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అభిలషించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో విద్యుత్ ఆపరేషన్స్‌కు ఆయన చేసిన సేవలు మరువరానివని గుర్తు చేసుకున్నారు. సీజీఎం మసిలామణి మాట్లాడుతూ సుధీర్ఘ కాలం చేసిన సేవలన్నీ ఒక ఎత్తయితే హుదూద్, తితిలీ తుఫాన్‌లలో అందించిన సేవలు మరో ఎత్తు అని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులందరూ తనకు సహకరించి తోడ్పాటు అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ ఇన్‌ఛార్జి డైరెక్టర్లు విజయ్ లలిత, రామ చంద్ర ప్రసాద్, సీజీఎంలు రవి కుమార్, జే శ్రీనివాస్ రావు, పీ. శ్రీనివాస్, బి అశోక్ కుమార్ , సులేఖ రాణి, టీవీఎస్‌ఎన్ మూర్తి, అచ్చి రవి కుమార్, విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు తదితరులు మసిలామణి సేవలను కొనియాడారు.

# సనపల ఆధ్వర్యంలో ఘనంగా వాసుపల్లి జన్మదిన వేడుకలు



**జనవరి 31 మేజర్ న్యూస్.**

వైకాపా జిల్లా బీసీ అధ్యక్షులు సనపల ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. వాసుపల్లి గణేష్ కుమార్ కేక్ కటింగ్ చేసి సనపల భారత్ కి తినిపించారు. అనంతరం దక్షిణ వైసీపీ శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సనపల భరత్ మాట్లాడుతూ దక్షిణ ప్రజల ఆపద్బాంధవుడు, నేతలకు కార్యకర్తలకు అండగా.. అన్నగా నిలిచే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ముందుగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన అధికారంలోకి మళ్లీ రావాలని కోరుకుంటున్న ప్రజల ఆకాంక్ష నెరవేరాలన్నారు. నిరంతరం ప్రజలతోనే ఉంటూ ప్రజలకు సేవ చేసే వాసుపల్లి గణేష్ కుమార్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని సనపల భరత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకల భక్తుల ప్రసాదరావు 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 33 వార్డ్ అధ్యక్షులు ఎమ్ రమేష్, 42 వార్డ్ అధ్యక్షులు బీసెట్టి ప్రసాద్, 39 వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, దక్షిణ నియోజకవర్గం వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బెవర మహేష్, ఆకుల శ్యామ్, సూర్య, కంటుమిచ్చు సాగర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ : జి వి సత్యవాణి.

### -కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరిక.





**మెరకముడిదాం జనవరి 31 మేజర్ న్యూస్.**

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని చీపురుపల్లి ఆర్డీఓ జి వి సత్యవాణి అన్నారు. మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 55 వ పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యం లో ఆర్డీఓ జి.వి సత్యవాణి మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల పోలింగ్ కేంద్రంను పరిశీలించి అక్కడ వసతుల పై ఎమ్మార్వో అజూ రఫీ జాన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్వో అజూ రఫీ జాన్ ఆర్డీఓ కు అన్ని విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ జనవరి 29 నుండి ఎన్నికలుముగిసే తేదీమార్చి 8 వరకూ ఎటువంటి బ్యానర్లు,పెట్టకూడదని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యం లో కోడ్ అమల్లో ఉన్నంత వరకూ అందరూ ఎన్నికల కోడ్ నిబందనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంట ఎమ్మార్వో అజూ రఫీ జాన్, బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్, మండల మండల సర్వేయర్ శంకర్రావు, విఆర్ఓ, బోనేల. శ్రీనువాస రావు, విఆర్ఎ భాష తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ కన్యకా పరమేశ్వరి "ఆత్మార్పణ" దినోత్సవం.

### -ప్రభుత్వ లంచనాలతో వైభవోపేతంగా వేడుక.





**అనకాపల్లి, జనవరి 31, మేజర్ న్యూస్:**

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టణం పురవీధులలో అమ్మవారి నామ సంకీర్తనతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకములు, పంచామృతాల అభిషేకం నిర్వహించి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. గోపూజ, అన్నదానం నిర్వహించారు. ఆలయ మండపంలో 102 వెండి ప్రమీదలతో అమ్మవారికి దీపారాధన అనంతరం ప్రసాద పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఘ కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కార్పొరేటర్ మాధంశెట్టి చిన్నతల్లి నీల బాబు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి. వి.యు.ఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం ఉత్తరనియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొరువాడు చిన్నా నియామకం..



**అక్కయ్యపాలెం జనవరి 31 మేజర్ న్యూస్**

వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ , విశాఖ ఉత్తరనియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొరువాడ చిన్నా ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. దీవంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం జగన్ చేస్తున్న పోరాటంలో కొరువాడ చిన్నా,పార్టీ ఆవిర్భావం నుంచి గాని,షర్మిలమ్మ పాదయాత్రలో పాల్గొంటూ, సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొంటూ, నా వంతుగా నా బాధ్యతగా ప్రతి కార్యక్రమాలు పాల్గొంటూ వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట మొదలు పెట్టడం జరిగిందని,పార్టీ నేను చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం,విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించిందన్నారు.తన మీద నమ్మకంతో విశాఖపట్నం ఉత్తరనియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ,మాజీ మంత్రివర్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ కి, అలానే ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మాజీ రాష్ట్ర నెడ్ చైర్మన్ కె.కె రాజు కి అలానే స్థానిక జీవీఎంసీ డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్ కి ,తాను మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నని .నాపే నమ్మకంతో ఇచ్చిన పదవి ని బాధ్యతగా నిర్వహిస్తానని కోరువాడ చిన్నా పేర్కొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన వసతులు కల్పించాలి



**నెల్లిమర్ల, జనవరి 31, మేజర్ న్యూస్:**

ఈనెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన వసతులు కల్పించాలని తహశీల్దార్ సుదర్శన రావు చెప్పారు. నెల్లిమర్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన టాయిలెట్లు, ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు ఏర్పాట్లను చేయాలని హెచ్ ఎంకి సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాథ రావు, విఆర్ఓ రెడ్డి గోవిందరావు, ఎ ఎస్ఐ మూర్తి, విఆర్ ఎ సూరిబాబు పాల్గొన్నారు.

## 1న కళా భారతిలో 'నిర్మలాంజలి ఫెస్టివల్'

### -మాతాజీ నిర్మలా దేవి 100వ శతజయంతి కార్యక్రమంలో భాగంగా సహజ యోగా, ధ్యానం కార్యక్రమాలు

**విశాఖపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్ :**

ఒత్తిడితో నిండిన జీవితంలో ప్రశాంతతను ప్రసాదించే మార్గాల్లో సహజ యోగా ఒకటి.




అందుకే ఫిబ్రవరి 1న శనివారం కళాభారతిలో సహజ యోగా ధ్యానం అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 'నిర్మలాంజలి ఫెస్టివల్' పేరిట జరగనున్న ఈ కార్యక్రమ వివరాల్ని సంఘం రాష్ట్ర కో%-%ఆర్డినేటర్ కె.రామకృష్ణ మీడియాకు వివరించారు. మాతాజీ నిర్మలా దేవి సహజ యోగా కార్యక్రమం 149 దేశాల్లో కొనసాగుతోందన్నారు. మాతాజీ 100వ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా రూ.100 నాణెం విడుదల చేశారని కెప్టెన్ పి.బాబూరావు తెలిపారు. దూరదర్శన్ ఆర్టిస్ట్ నేహా వర్మ మాట్లాడుతూ ఆమె శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రపంచం నలుమూలలా సహజ యోగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ శేష కుమారి మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌లో 'స్వరంగ్' అనే సంగీత ప్రదర్శనతో పాటు 'కుండలినీ వృత్తాంతం' అనే కథక్, ఒడిస్సీ నాట్యాల జుగల్బందీ నృత్య రూపకం, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత హిందుస్థానీ గాత్ర సంగీతకారుడు కౌశిక్ ఐతల్ ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డి.శివ రమేష్, వీవీవీవీ ప్రసాద్, స్వాతి ప్రియ, వర్మ, సుభాషిణి, మీనాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే భూముల్లో అలసత్వం వద్దు ఆర్డిఓ జీవి సత్యవాణి.

### -జేసి పర్యవేక్షణ ఉంది. జాగ్రత్తలు తీసుకోండి.!

**మెరకముడిదాం జనవరి 31 మేజర్ న్యూస్**

రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూములు పై ఖచ్చితత్వం ఉండాలని, అలాగే



రెవెన్యూ గ్రామ సభలు జరిగిన గ్రామాల నుంచి వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జీవి.సత్యవాణి మండల అధికారులను కోరారు. శుక్రవారం మెరకముడిదాం మండలం పర్యటనకు వచ్చిన ఆర్డిఓ రెవిన్యూ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల పనితీరు పై ఎమ్మార్వో అజూ రఫీ జాన్, ఆ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన వితల పైన, అనంతరం అధికారులు తీసుకున్న చర్యల పైన జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ ఉందని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రీ సర్వే కోసం మండలంలో పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉన్నందున రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమస్యల సత్వర పరిష్కారం దిశగా చూడాలని, ఎమ్మార్వో అజూ రఫీ జాన్ కు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమం లో రీ సర్వే డిటీ ఆర్ కె నాయుడు, సర్వేయర్ శంకర్రావు, డిప్యూటీ తహశీల్దార్ భాస్కర రావు, ఆర్ ఐ నాగమణి, వెలుగు సర్వేయర్ బి.రాము, అందరు విఆర్ఓ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం రుచికరంగా వండాలి

**నెల్లిమర్ల, జనవరి 31, మేజర్ న్యూస్:**

మధ్యాహ్న భోజనం రుచికరంగా వండాలని తహశీల్దార్ సుదర్శన రావు



సూచించారు. నెల్లిమర్ల బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలుతీరుని తహశీల్దార్ శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు వండిన పప్పు పలచగా ఉండడం వల్ల తహశీల్దార్ అసంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు సూచించారు. పరిశీలనలో డిటి వివిఆర్ జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### -స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి -మండల కేంద్రంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం -పౌరుల హక్కులకు భంగం కలిగిం చకూడదు... ఎస్ ఐ రమేష్ నాయుడు




**గరుగుబిల్లి ,జనవరి 31,మేజర్ న్యూస్:**

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడు తూ చట్టాలపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు సివిల్ రైట్స్ డే కార్యక్రమమును గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరా లపై ప్రజలకు అవగాహన కల్పించా రు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు వారణాసి శ్రీనివాసరావు, అమరాపు మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

### -రావివలసలో ర్యాలీ నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది

### -ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ కే కార్తీక్, డాక్టర్ కీర్తి, ఈ ఓ ఎస్ ఎస్ ప్రకాష్, తదితరులు



**గరుగుబిల్లి, జనవరి 31 ,మేజర్ న్యూస్:**

కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించడం వల్ల ఆరు మాసాలలో పూర్తిగా నయమవు తుందని మండల పరిధిలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే కార్తీక్ అన్నా రు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో కుష్టు వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవ హారం కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ మాట్లా డుతూ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తిం పుపై వచ్చే నెల రెండవ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తి, ఈ ఓ ఎస్ ఎస్ ప్రకాష్ ,డి పి ఎం ఓ వై బలరామునాయుడు, వైద్య సిబ్బంది గుండ్రెడ్డి సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### -మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్

### -పశు వైద్య శిబిరంలో పశువులకు తనిఖీలు

### -పాల్గొన్న పశు వైద్య సిబ్బంది శ్రీరాములునాయుడు, వెంకటి, తదితరులు



**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్:**

మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో నిర్వ హించిన పశు వైద్య శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీ లలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీ నుంచి గ్రామపంచాయతీ వారిగా పశువైద్య శిబిరాలను నిర్వహించా రు. ఈసందర్భంగా మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండ ల పరిధిలోని ఆయా గ్రామపంచాయ తీలో నిర్వహించిన పశు వైద్య శిబి రాలలో గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యమును అంద జేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా పశువులకు దూడలకు సన్న జీవాలకు నట్టల నివారణ మందును త్రాగించడం జరిగిందని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా నట్ట ల నివారణ మందు జీవాలు, దూడ లకు, తాగించడం వలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని తద్వా రా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుం దని డాక్టర్ సురేష్ కుమార్ తెలిపా రు. మండలంలో నిర్వహించిన ఉచి త పశు వైద్య శిబిరాలు శుక్రవారంతో ముగిశాయని తెలిపారు.ఈకార్యక్ర మంలో పశు వైద్య సిబ్బంది మంత్ర బుడ్డి శ్రీరాములునాయుడు,ఆలు గుల వెంకటి, తదితరులు పాల్గొన్నా

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమర్ధవంతంగా అమలు చేయాలి ఎండిఓ కే వెంకన్న బాబు.

**రావికమతం జనవరి 31 మేజర్ న్యూస్:**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కోడ్ ఆఫ్ కాండక్ట్ ను సమర్థవంతంగా అమలు చేయాలని ఎండిఓ కే వెంకన్న బాబు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి 8 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు ఈ కాలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల హోర్డింగులు, ఫ్లెక్సీలును తొలగించాలని ఉత్తర్వులు పేర్కొన్నారు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ నాయకుల సమావేశాలు కూడా విధిగా అనుమతి తీసుకోవాలని దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఆయా గ్రామాల పరిధిలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం కిట్లు అందజేత

-కిట్లు అందజేసిన ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణకుమారి

-రక్తహీనతతో ఉన్న గర్భిణీలకు పంపిణీ చేయనున్న పౌష్టికాహారం కిట్లు

-గర్భిణీలు ,బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయం



**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్:**

గర్భిణీల్లో రక్తహీనతను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రా ల ద్వారా పౌష్టికాహారం కిట్లను అంద జేయడం జరుగుతుందని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని గొట్టాపు సుగుణకుమారి అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు 76 పౌష్టికాహారం కిట్లను శుక్రవారం అంగ న్వాడీ వర్కర్లకు అందజేశారు. ఈసం దర్భంగా జరిగిన సమావేశంలో పిఓ సుగుణకుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు గర్భిణీల్లో రక్తహీనతను నివారించేందుకు ఈపౌష్టికాహారం కిట్లను పంపిణీ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. గర్భిణీల్లో రక్తహీనతను నివారించడమే ప్రభు త్వ ధ్యేయమని పిఓ సుగుణకుమారి వెల్లడించారు. రక్తహీనత నివారణ దిశగా అమ్మకు అమృత ఆహారం కిట్ లో రాగి బిస్కెట్లు,శనగచక్కి, కొబ్బరిచక్కీ, తదితర పౌష్టికాహార సామాగ్రి ఉంటుందన్నారు.ప్రస్తుతం అందజేసిన పౌష్టికాహారం కిట్లను అంగన్వాడీ వర్కర్లు తక్షణమే రక్తహీ నతతో ఉన్న గర్భిణీలకు అందజే యాలని పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో గరుగుబిల్లి, పెదగుడబ, ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మి, రావివలస సెక్టార్ సూపర్వైజర్ అరుణకుమారి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## మోకాళ్ళతో నిరసన.




**దుంబ్రిగుడ, జనవరి 31, మేజర్ న్యూస్:-**

ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణంకు భూములు ఇచ్చిన భూదాతలకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ ఆ పాఠశాల ఆవరణ ఎదుట చేపట్టిన ఆందోళన శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన శిబిరంలో పాల్గొని మోకాళ్ళతో నిలబడి నిరసన తెలియజేస్తూ తమ సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి చిన్నస్వామి మాట్లాడుతూ భూములు ఇచ్చిన దాతలకు ఉద్యోగాలు కల్పించకుండా వేరే వారికి వారి స్థానంలో నియమించడం సరికాదు అన్నారు. తొమ్మిది రోజు నుంచి దీక్షలు చేపట్టి ఆందోళన చేస్తున్న అధికారులు న్యాయం చేయకపోవడం విచారకరమన్నారు తక్షణమే భూదాతలకు ఉద్యోగులు కల్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పరశురాం, జగన్నాథం, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా వైయస్సార్ సిపి మహిళ విభాగం అధ్యక్షురాలుగా లోచల సులోచన

**గొలుగొండ మండలం జనవరి 31 మేజర్ న్యూస్**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నుండి వైయస్సార్ సిపి మహిళ విభాగ అధ్యక్షులురాలుగా స్థానిక మాజీ ఎమ్మెల్యే గౌ?.. శ్రీ పెట్ల ఉమా శంకర్ గణేష్ దీవెనలతో ప్రస్తుతం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు వారి ఆశీర్వాదంతో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించబడ్డ గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత ను మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా నియమించారు శాసనమండలి శ్రీమతి వరద కళ్యాణి ని రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యదర్శిగా మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ బొడ్డేడు ప్రసాద్ చోడవరం మాజీ శాసనసభ్యులు మరియు నూతన అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త గా నియమించబడ్డ శ్రీ కరణం కర్మ శ్రీ దుస్వాలా తో శ్రీమతి లోచల సులోచను సత్కరించి శుభాకాంక్షలు తెలియపరిచారు దీని గాను ఆమె స్పందించి నేను ఈ స్థాయికి రావడానికి ముఖ్యకార్కులైన ప్రతి ఒక్కరికి మరి ముఖ్యంగా పెట్ల ఉమాశంకర్ గణేష్ కి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియపరుస్తూ వైఎస్ఆర్సిపి పార్టీని బోలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలియపరిచారు

## ఆర్ అండ్ , గోతులు పూడ్చిమానవత్వం సాటుకున్న చోద్యం సర్పంచ్ ఆదపు రెడ్డి గోపాల కృష్ణ



**గొలుగొండ మండలం జనవరి 31 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలం చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాల కృష్ణ తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. తన సొంత నిధులతో గ్రావెల్ వేశారు.గొలుగొండ మండలం ఆరి లోవ అడవి ప్రాంతంలో అసంతృప్తి గా మిగిలి ఉన్న కల్వర్టు గోతులు లో గ్రావెల్ వేసి గోతులు పూడ్చారు. ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా రోడ్డు సౌకర్యం కల్పించారు. దీనిపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కిత్తంపేట పాఠశాలలో పాలకవర్గం ఆమోదం మేరకే చెట్టు తొలగింపు చైర్మన్ రాము



**రావికమతం జనవరి 31 మేజర్ న్యూస్ :**

జెడ్ బెన్నవరం పంచాయతీ కిత్తంపేట గ్రామ పూర్వపు పాఠశాలలో అక్రమంగా చెట్టు నరికే తరలించారన్న సర్పంచ్ ఫిర్యాదు వాస్తవం కాదని స్కూల్ కమిటీ చైర్మన్ సాలాపు రాము తెలిపారు. శుక్రవారం ఆయన నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ కూలిపోవడానికి సిద్ధంగావున్న ఈ చెట్టును తొలగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన గత ఏడాది నవంబర్ 13న పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాలకవర్గం తీర్మానించిందన్నారు. ఈ మేరకు నిబంధనల ప్రకారం చెట్టు తొలగించి తరలింపుకు వేలంపాట నిర్వహించేమని తెలిపారు. చెట్టు నరికి తరలించకపోతున్నారని సర్పంచ్ రామలక్ష్మి ఫిర్యాదు చేయడం వర్గ విభేదాలకు దారితీస్తుందని చైర్మన్ రాము తెలిపారు .

## వీడని అడవి ఏనుగులు.

### -లబోదిబోమంటున్న రైతులు



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 31, (మేజర్ న్యూస్).**

జియమ్మ వలస మండలం, పెద్దమేరంగి రైస్ మిల్లు లోకి గురువారం రాత్రి అడవి ఏనుగులు చొరబడ్డాయి.మిల్లు లో ఉన్న ధాన్యం బస్తాలను పూర్తిగా నాశనం చేశాయి. ఏనుగుల సంచారం పై అటవీశాఖ అధికారులు పూర్తిగా దృష్టి పెట్టకపోవడంతో ఇటువంటి సంఘటనలే జరుగుతున్నాయని ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల అడవి ఏనుగులు కురుపాం ఏజెన్సీలో తిరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి మిల్లులో తలుపులు పూర్తిగా పగలగొట్టాయి. కురుపాం నియోజకవర్గంలో అడవి ఏనుగులు సంచారం తో ప్రజలకు రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ఇప్పటికీ అడవి ఏనుగులు దాడీలో చాలామంది మృత్యువాత పడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏనుగుల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఏనుగులు ధ్వంసం చేసిన ధాన్యం, బియ్యం.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫ్లయింగ్ స్క్వాడ్ నియామకం



**రావికమతం జనవరి 31 మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రావికమతం మండలం లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను జిల్లా కలెక్టర్ నియమించారు. తాసిల్దార్ బి. వెంకటరమణ ఎస్సై రఘు వర్మ తో పాటు వీడియో గ్రాఫర్ బృందం మండలంలో పర్యటించి కోర్ట్ ఉల్లంఘన పై కేసులు నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రక్తహీనత నివారణ దిశగా అమ్మకు అమృత ఆహారం. లిలిలిపలు అంగనవాడి కేంద్రాల్లో అమృత ఆహారం పంపిణీ చేసిన ఇన్చార్జి సిడిపిఓ రాజలక్ష్మి.





**గుమ్మలక్ష్మీపురం. జనవరి 31, (మేజర్ న్యూస్).**

గర్భిణీ స్త్రీలు, బాలింతల్లో రక్తహీనత నివారణ దిశగా అమృత ఆహారాన్ని పలు అంగన్వాడీ కేంద్రాల్లో శు క్రవారం పంపిణీ చేశామని భద్రగిరి అంగనవాడి ప్రాజెక్టు ఇన్చార్జి సిడిపిఓ ఎన్. రాజలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో టిక్క బాయి, కోసింగ భద్ర, ఎల్విన్ పేట-2, ఎస్కే పాడు, గుణద, తదితర అంగన్వాడీ కేంద్రాల్లో రక్తహీనత నివారణ దిశగా అమృత ఆహారాన్ని పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు మునగ ఆకు బిస్కెట్లు, రాగి ముదురు మిల్లెట్ బిస్కెట్లును రస్తాకుంటుబాయి, కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో పంపిణీ చేసామని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ సూచనలతో అనీమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసామని అన్నారు. ఈ మేరకు గర్భిణీ స్త్రీలు అనీమియా ఉన్న బాలింతలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకుని బలవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి అంగనవాడి సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, దౌలత్ ఉన్నీసా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు తొలగింపు తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు





**మునగపాక జనవరి 31 మేజర్ న్యూస్**

మండలంలో కాకరపల్లి,ఒంపోలుపేట రెవెన్యూ గ్రామాలలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను నిర్మించిన పాకలను, షెడ్ లను శుక్రవారం మండల తహసిల్దార్ ఎస్ ఆది మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తొలగించారు, ఒంపోలు పేటలో సర్వేనెంబర్ 37 గ్రామ ఖంట స్థలం, పెద్ద కాలువ పక్కన ఆక్రమణకు గురైనది, ఒంపోలు పేట అంగన్వాడి కేంద్రం నుంచి స్మశానం వరకు బైపాస్ రోడ్డుకి నిర్మించుటకు స్థలం ఆక్రమణకు గురైనట్లు గుర్తించి తొలగించారు, అలాగే కాకరపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబరు 229 లో కొండ పోరంబోకు స్థలం ఆక్రమణకు గురైన గుర్తించి అందులో ఉన్న ఆక్రమణదారులను,పాకలు, షెడ్ లు తొలగించారు, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, రీ సర్వేడిటీ పడాల్, డిటి శేషుబాబు, వీఆర్వోలు సింహాచలం, కోటి, అప్పారావు, వీఆర్ఏలు సన్యాసిరావు, శాంతి, చిన్న, రాజు, శ్రీను, పద్మ, తదితరులు పాల్గొన్నారు



## సూర్య పీఠంలో మాఘహేల

**పార్వతీపురం రూరల్ జనవరి 31 (మేజర్ న్యూస్):**

రథసప్తమి వేడుకల్లో భాగంగా ప్రముఖ శ్రీ సూర్యా పీఠంలో మాఘ హేళ సూర్య వైభవ వార్షికోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. శుక్రవారం పట్టణానికి చెందిన ప్రముఖులు అలాగే తెదేపా నాయకులు కలిసి పీఠం వ్యవస్థాపకులు అశేష శేముషీ నిధి బ్రహ్మశ్రీ వేమకోటి నర హరిశాస్త్రి దంపతులతో కలిసి ఈ కరపత్రాలను విడుదల చేశారు. ఎంతో పవిత్రంగా మాఘహేల ప్రత్యేక పూజలు ప్రతి సంవత్సరం పీఠంలో నిర్వహించడం మానవాయితీగా వస్తుందని, ఈ ఏడాది కూడా అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పూజలు జరుగుతాయని బ్రహ్మశ్రీ తెలిపారు. భక్తులు అలాగే ఆసక్తి ఉన్నవారు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ నెల నాలుగో తేదీన జరగనున్న రథసప్తమి రోజు ఈ పూజలు ముగుస్తాయని వివరించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.


## ఉత్తమ విద్యుత్ శాఖ అధికారిగా బాలకృష్ణ.



**నర్సీపట్నం జనవరి 31 మేజర్ న్యూస్:**

అనకాపల్లి జిల్లా విద్యుత్ శాఖ ఏఈ బాలకృష్ణకు ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. 11 జిల్లాలో 340 మంది ఏఈల లో ఉత్తమ అధికారులని ఎంపిక చేయగా నర్సీపట్నం నియోజకవర్గ మాకవరపాలెం మండలం ఉత్తమ విద్యుత్ శాఖ ఏఈగా బాలకృష్ణ ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఏడిఈ త్రినాధరావు మరియు విద్యుత్ శాఖ ఏఈలు బాలకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏటిఎట్టిన యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసి ఉత్తమ అధికారులు గా పేరు తెచ్చుకోవాలని కోరారు.

## నేడు మునగపాక గౌరీ పరమేశ్వరల ఉత్సవం



**మునగపాక జనవరి 31 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక శ్రీ గౌరీ పరమేశ్వరులను శుక్రవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సురేంద్రను సత్కరించారు, ఫిబ్రవరి ఒకటో తేదీ శనివారం జరగబోయే శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది, ఉత్తరాంధ్రకే ప్రసిద్ధి చెందిన ఈ మహోత్సవం జిల్లా నలుమూలల నుంచి కుటుంబ సమేతంగా, చూడటానికి వీలుగా, ఏర్పాటు చేసింది, అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పెంటకోట విజయ్, పొలిమేర కృష్ణ, ఆడారి అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, టెక్కలి పరుశురాం, ఆడారి శ్రీకాంత్, ఆడారి కన్నబాబు, దాడి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు

## వాసుపల్లి ని కలిసిన వార్డు అధ్యక్షులు.

### - కృతజ్ఞతలతో గణేష్ కుమార్ నీ సన్మానించిన దక్షణ వైసిపి శ్రేణులు



జనవరి 31, మేజర్ న్యూస్ :

ఇటీవల విడుదల చేసిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్సీపి) అనుబంధ విభాగాల అధ్యక్షులు నియామకం పట్ల దక్షిణ వైసీపీ శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేస్తూ దక్షిణ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని ఘనంగా సత్కరించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో వార్డు అధ్యక్షులు కలిసి శాలువా కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. యూత్ వింగ్ తాడి రవితేజ, ఎస్సీ సెల్ ఆకుల శ్యాం కుమార్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ వాసర్ల సుబ్రహ్మణ్యం, వాణిజ్య విభాగం కడియం ప్రసాద్, కల్చరల్ విభాగం పెనుగొండ సూర్య నాయుడు, పబ్లిసిటీ విభాగం జి సూర్యనారాయణ(సుధా), బూత్ కమిటీస్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు. సకల భక్తుల వాసుపల్లినీ మర్యాద పూర్వకంగా కలిశారు. దక్షిణ నియోజకవర్గంలో వైసిపి పార్టీని మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చేలా కృషి చేస్తామని ముక్తకంఠంతో తెలియజేసారు. ప్రజలు జగనన్న ప్రభుత్వంలో పేద సామాన్య ప్రజలు ఎంతో ఆనందంగా ఉండే వారిని, కానీ సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నీ మళ్ళీ అంధకారంలోకి నెట్టారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 33 వార్డ్ అధ్యక్షులు ఎమ్ రమేష్,35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకరెడ్డి,42 వార్డ్ అధ్యక్షులు బీసెట్టి ప్రసాద్, 39 వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, దక్షిణ నియోజకవర్గం వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బెవర మహేష్, ఆకుల శ్యామ్, సూర్య, కంటుమిచ్చు సాగర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పాట ఓ చైతన్యం

### -ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ



విశాఖపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్ :

బహుజన యుద్ధనౌక గద్దర్ జయంతిని పురస్కరించుకుని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ఆయనకు ఘన నివాళులు అర్పించారు గద్దర్ పాట చైతన్యం అని గద్దర్ మన మధ్య లేకపోయినా తన పాటతో దశ దిశ చూపారని అన్నారు పాటతోనే మార్పు అనివార్యంగా వస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు తన పాటతోని అక్కడ ప్రజలను చైతన్యం చేశారని అన్నారు గద్దర్ లేని లోటు ఎప్పటికీ తీరుదని కానీ ఆయన పాట నిత్యం ప్రజలతో ఉంటుందని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ తెలిపారు ఈ సందర్భంగా గద్దర్ కి ఘన నివాళులు అర్పించారు

## విశాఖ సౌత్ యూత్ అధ్యక్షుడిగా తాడి రవితేజ



జనవరి 31 (మేజర్ న్యూస్).

విశాఖ సౌత్ వైకాపా యూత్ అధ్యక్షుడిగా తాడి రవితేజ నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తాడి రవితేజ మాట్లాడుతూ వైసిపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీకి కి తాను చేసిన సేవలు గుర్తించి సౌత్ యూత్ అధ్యక్ష పదవి కి అవకాశం కల్పించిన వాసుపల్లి గణేష్ కుమార్ కి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా సౌత్ నియోజకవర్గంలో మళ్లీ వైసిపి పార్టీని నూరు శాతం ప్రజలు ఆశీస్సులు అందే విధంగా కృషి చేస్తానని తాడి రవితేజ తెలిపారు. అబద్దాల హామీలతో అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. సౌత్ నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ప్రభుత్వం మళ్లీ ప్రజల ఆదరణతో అధికారంలోకి రావడం ఖాయమని తాడి రవితేజ స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ బి ఎల్ వో గా ఆర్.విజయలక్ష్మి.

### -జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వైనం.



గుమ్మలక్ష్మీపురం, జనవరి 31 (మేజర్ న్యూస్)

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఆర్.విజయలక్ష్మి ఉత్తమ బిఎల్ఓ గా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజాన విజయలక్ష్మి ప్రశంస పత్రాన్ని అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ మేరకు మండలానికి చెందిన పలువురు సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ, మా తోటి సహచర సంక్షేమ మరియు విద్య సహాయకులు అయిన రాజాన విజయ లక్ష్మి మా తోటి గుమ్మలక్ష్మీపురం మండలం సంక్షేమ మరియు విద్య సహాయకులు అందరి తరుపున ఘనంగా సమాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం సచివాలయ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, తోటి సచివాలయ ఉద్యోగులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కుష్టు వ్యాధి పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి.

### -తాడికొండ పిహెచ్సి వైద్యులు బుద్దేశ్వర రావు.



గుమ్మలక్ష్మీపురం, జనవరి 31 (మేజర్ న్యూస్).

కుష్టు వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బుద్దేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఆయన తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ ఆ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. కుష్టు వ్యాధి నివారణ మందులతో పూర్తిగా నయమవుతుందని అన్నారు. కుష్టు వ్యాధి ప్రారంభ దశలో కొంతమేరకు మందులతో నివారించుకోవచ్చని ఈ మేరకు కుష్టు వ్యాధి ఉన్న వ్యాధిగ్రస్తులు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఎడల మందులను అందజేస్తామని అన్నారు. ఈ మేరకు కుష్టు వ్యాధి శరీరంలో ఇతర అవయవాలకు వ్యాప్తి చెందకుండా సాధ్యమైనంత మేరకు నయం కాగలరని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కుష్టు వ్యాధిపై అవగాహన ఏర్పాటు చేసుకొని అశ్రద్ధ చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ బి ఎల్ వో గా ఆర్.విజయలక్ష్మి

### -జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వైనం.



గుమ్మలక్ష్మీపురం, జనవరి 31 (మేజర్ న్యూస్).

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఆర్.విజయలక్ష్మి ఉత్తమ బిఎల్ఓ గా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజాన విజయలక్ష్మి ప్రశంస పత్రాన్ని అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ మేరకు మండలానికి చెందిన పలువురు సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ, మా తోటి సహచర సంక్షేమ మరియు విద్య సహాయకులు అయిన రాజాన విజయ లక్ష్మి మా తోటి గుమ్మలక్ష్మీపురం మండలం సంక్షేమ మరియు విద్య సహాయకులు అందరి తరుపున ఘనంగా సమాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం సచివాలయ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, తోటి సచివాలయ ఉద్యోగులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రపంచ పికిల్‌బాల్ లీగ్ 6వ రోజు

### -హైదరాబాద్ సూపర్‌స్టార్స్, డిల్లీ దిల్‌వాలేపై విజయం

విశాఖపట్నం, జనవరి 30, 2025:

ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్ 4-1 తేడాతో డిల్లీ దిల్‌వాలేపై తిరుగులేని విజయం సాధించింది. ఎడ్వర్డో ఇరిజారీ పురుషుల సింగిల్స్‌లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మాక్స్ ఫ్రీమాన్‌పై 24-9తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్‌లో సూపర్‌స్టార్లు ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్‌జారెక్‌తో కలిసి లుడోవికా స్కియాకీ అరంగేట్రం చేసింది. హైదరాబాద్‌కు తక్కువ స్కోరింగ్ అయినా 14-7 విజయాన్ని సాధించింది. పురుషుల డబుల్స్ హోరాహోరీ పోరులో హైదరాబాద్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. డిల్లీ నుంచి సెకండ్ హాఫ్‌లో పోరాటం ఉన్నప్పటికి, రాస్ విట్టేకర్, మాక్స్ ఫ్రీమాన్ 10-8తో కెంటా మియోషి, లియాండర్ లాజారోలను అధిగమించారు. లైన్‌లో టై కావడంతో.. మహిళల సింగిల్స్‌లో మదలీనా గ్రిగోరియు తన శక్తిని ఉపయోగించి అలెక్సా షుల్‌ను 22-8తో ఓడించి, హైదరాబాద్‌కు విజయాన్ని అందించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో గట్టి పోటీ కనిపించింది. డిల్లీ ప్రయత్నాలు చేసినప్పటికి హైదరాబాద్ 11-9తో తమ ఆధిపత్యాన్ని చూపిస్తూ విజయాన్ని సొంతం చేసుకుంది.లీగ్ నిర్ణయాత్మక దశ వైపు వెళుతుండగా అందరి దృష్టి రేపటి పోటీపైనే ఉంది. ముంబై పికిల్ పవర్ బెంగళూరు జవాన్లతో తలపడుతుంది. పూణే యునైటెడ్ డిల్లీ దిల్‌వాలేతో తలపడుతుంది. ఇది పికిల్‌బాల్ పోటీలో మరొక ఉత్కంఠభరితమైన రోజు అని చెప్పవచ్చు.

## నిరక్షరాస్య డ్వాక్రా సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



### -ఎంపీడీవో కే.వెంకన్న బాబు

రావికమతం జనవరి 31 మేజర్ న్యూస్:

నిరక్షరాస్య డ్వాక్రా సభ్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ఎండిఓ కే వెంకన్న బాబు కోరారు. వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వయోజన విద్య వాలంటీర్ల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండలంలో డ్వాక్రా సంఘాలలో నిరక్షరాస్యులైన వారిని గుర్తించి ఏడాది కాలంలో వాళ్లందర్నీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగించడం, సైబర్ నేరాల కు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు సూచించాలని కోరారు. అనంతరం వయోజన విద్య రూపొందించిన పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గర్భంలో అక్రమ నిర్మాణాలు

### -నిద్ర వస్తాలో రెవిన్యూ శాఖ.

పార్వతీపురం రూరల్ జనవరి 31 (మేజర్ న్యూస్):



మండలానికి ఆనుకొని ఉన్న వెంకంపేట రెవెన్యూ పరిధిలో విలువైన చెరువులు రోజురోజులు కనుమరుగవుతున్నాయి. కబ్జా కోర్లు అధికారుల అలసత్వం చూసి ఎక్కడపడితే అక్కడ ఆక్రమించుకొని యదేచ్ఛగా ఇల్ల నిర్మాణాలు చేపడుతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా చెరువులను యదేచుగా వాళ్ళ సొంత భూములు వలె వెంచర్ లేసి రియల్టర్లు అమ్ముకుంటున్న సరే వారి పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వైకెయం కాలనీలో చెరువు గర్భంలో 30 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు స్థానిక ప్రజలు అంటున్నారు.ప్రభుత్వ భూమిలో ఆక్రమించుకునే భాగంలో నకిలీ పట్టాలు సృష్టించి భూ కబ్జాదారులు కోట్ల లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థ ఉన్నప్పటికీ వెంకంపేట సచివాలయ సిబ్బంది విధి నిర్వహణ అంతు పట్టడం లేదు. ప్రభుత్వ స్థలములో ఇల్లులు ఎవరు నిర్మిస్తున్నారని అడిగిన సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారు. వాళ్ళ అనుమతితోనే ప్రభుత్వ స్థలాలలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఉంటే రెవెన్యూ శాఖ అధికారుల నిద్ర వస్తా అంతా ఇంతా కాదు. ప్రభుత్వంలో స్థలాలలో ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేసుకుంటున్నా సంబంధిత రెవెన్యూ విఆర్ఓ దర్శనం ఇవ్వకపోవడం పనులుమానాలకు తావిస్తుంది. రాజకీయ నాయకుల అండదండలతోనే కబ్జా కోర్లు ఆక్రమించుకుంటే నాయకుల ఒత్తిడితో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది యాత్ర మందు కబ్జాలపై దృష్టి సారించడం లేదని బహిరంగ రహస్యం.

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితేనే ఉత్తమ ఫలితాలు.

### -డిఈఓ తిరుమల చైతన్య.



పలాస,జనవరి 31,మేజర్ న్యూస్.

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించుకోగలరని డిఇఓ తిరుమల చైతన్య అన్నారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాదికారి డాక్టర్ సదాశివుని తిరుమల చైతన్య సందర్శించారు.ఈ సందర్భంగా పది, ఇంటర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కొడితే సిక్స్ కొట్టాలి రా, గతంలో ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి అనేవారు అంటే మన ఆశయాలు, ఆలోచనలు ఉన్నంతగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలమని, దానికి సరైన ప్రణాళిక,సమయ పాలన, క్రమశిక్షణ ఎంతో అవసమని,నువ్వు గెలిచినప్పుడు మాత్రమే ప్రపంచం నిన్ను గుర్తిస్తుందని,నీవెంట నడుస్తుందని అన్నారు.నువ్వు ఎలా ఉండాలో నువ్వే నిర్ణయించుకోవాలని దానికి తగ్గట్టు సాధన కూడా చెయ్యాలని అన్నారు. ఇష్టపడి చదవాలని,ఊరికే ఏది రాదని, అలాగే ఫాస్ట్ ఫుడ్స్ కి దూరం గా ఉంటూ,పోషకాహారం తీసుకొని, సుమారు ఏడు గంటలు నిద్రపోతూ, ఒత్తిడి ని అధిగామిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ఆవరణలో ఉన్న మహానుభావులు లా చరిత్ర లో మీకో పేజీ ఉండాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్వీ.రమణారావు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



గాజువాక, జనవరి 31, మేజర్ న్యూస్

క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు ను గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేశారు. శుక్రవారం నాడు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, డాక్టర్ బద్రీనాథ్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, క్షయవ్యాధిగ్రస్తులు నిర్దేశించిన మందులను క్రమబద్ధకంగా తీసుకుంటే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, అదేవిధంగా పౌష్టికాహారాన్ని తీసుకొని మరింత రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ అనిల్ కుమార్ , ల్యాబ్ సూపర్వైజర్ వాసు, టి బి హెచ్ వి లు రాణి , లోవరాజు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## తోటాడ హైస్కూల్లో జిల్లా విద్యాశాఖ అధికారి పర్యటన



మునగపాక జనవరి 31 మేజర్ న్యూస్

మండలంలో తోటాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా విద్యా అధికారి జి. అప్పారావు నాయుడు గారు,సమగ్రశిక్ష ఎపిసి జయ ప్రకాష్ ,సందర్శించారు.ముందుగా మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం పరిశీలించడం జరిగింది.మరియు విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. మధ్యాహ్నం భోజనం నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా టాయిలెట్స్ నిర్వహణ పరిశీలన, గ్రాంట్స్ పరిశీలన, తరగతి గదుల పరిశీలన చేసి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది.ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు లో మాట్లాడి పబ్లిక్ పరీక్షల పట్ల విద్యార్థులలో భయాన్ని పోగొట్టారు.తదుపరి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల ప్రోగ్రెస్ , నమోదు పెంచుట గూర్చి ఏపిసి వివరించడం జరిగింది. ఈ సందర్శనలో మండల విద్యా అధికారి -1 వేణు గోపాల రావు,ఎవశీ-2 దీ . శివ నాయుడు ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చీమాల సోమయాజులు,ఉపాధ్యాయులు, వీ. గోవింద పాల్గొన్నార

## కేంద్ర ఉక్కు మంత్రుల పర్యటన విజయవంతం : కేఎన్ఆర్



గాజువాక, జనవరి 31, మేజర్ న్యూస్

గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కేంద్ర ఉక్కు మంత్రుల పర్యటన విజయోత్సవం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గురువారం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, సహాయమంత్రి శ్రీనివాసవర్మ,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ విశాఖ ఉక్కు పరిశ్రమలో చేసిన పర్యటన విజయవంతమైందని అన్నారు. కూటమి నాయకులకు ప్రజా ప్రతినిధులకు కార్మిక సంఘాల నాయకులకు ఉక్కు పరిశ్రమ అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ,బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి , మాజీ అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు,ఎంపి శ్రీ భరత్, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , సెయిల్ డైరెక్టర్ కాశీరాజు , మాజీ ఎంపి జీవీఎల్, బిజేపి ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు ,మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్ కృషితో ఉక్కు కర్మాగారానికి 11440 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీ వస్తుందని అన్నారు. ప్యాకేజీ ప్రకటించిన తరువాత మొదటి సారి విశాఖ వచ్చిన కేంద్ర మంత్రులకు జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు ఆధ్వర్యంలో విమానాశ్రయంలో ఘణ స్వాగతం పలికామని చెప్పారు. షీలానగర్ లో బారీ క్రేన్ తో గజమాలతో నియోజకవర్గంలోకి స్వాగతం పలికామన్నారు. అడుగడుగునా జనం నీరాజనాలు పలుకుతూ హారతులు పట్టారని చెప్పారు. కేంద్ర మంత్రులు మాట్లాడుతూ మూడు నెలల్లో కార్మికుల , ఉద్యోగుల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మరో ఆరు నెలల్లో మూడవ బ్లాస్ట్ పర్నేస్ ప్రారంభమవుతుందని అన్నారు. పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్మికుడు ,ఉద్యోగస్తులు యాజమాన్యం కష్టపడి పనిచేయాలన్నారు. భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా పేనలిస్టు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు,ఈశ్వరరావు,కృష్ణ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**పార్వతీపురం రూరల్ జనవరి 31 ( మేజర్ న్యూస్):**

మండలంలోని వెంకంపేట గ్రామ శివారు పంట పొలాల్లో , మామిడి తోటలో పేకాట ఆడుతున్న వారిపై రూరల్ ఎస్సై సంతోష్ కుమారి తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. ఇందులో ఐదుగురు వ్యక్తులను తోపాటు వారి వద్ద నుంచి 3400 నగుదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో పేకాడుతుండడం చట్టరీత్యా నేరం కావడంతో ఎవరైనా ఈ విధంగా పేకాటలు నిర్వహించిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# నేటి నుంచి 2 రోజులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు



**భీమునిపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్ :**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరి 1,2 తేదీల్లో (శనివారం ,ఆదివారం ) ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, జాతీయ జెండాను, ఉత్సవాలు జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. అనంతరం పైలాన్ ఆవిష్కరణ, ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,విజేతలకు బహుమతులు ప్రధానం,ఉన్నత పదవులు అలంకరించిన పూర్వ విద్యార్థులకు,హైస్కూల్ ఉపాధ్యాయులుకు సన్మాన కార్యక్రమం జరుగుననీ అన్నారు.సాయంత్రం 4 గంటల నుండి 6.30 వరకు అతిధులు పూర్వ విద్యార్థులు ,ప్రస్తుత విద్యార్థులు తో ఊరేగింపు జరుగుననీ,తర్వాత బీచ్ వద్ద ఉన్న మన భీమిలిపార్క్ వద్ద పద్మభూషణ్,పద్మవిభూషణ్ రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ జరుగుననీ, అక్కడ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా హైస్కూల్ వరకు రావడంతో కార్యక్రమం తో మొదటిరోజు కార్యక్రమం ముగుస్తుందనీ, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు పూర్వ విద్యార్థులు కు సెయింట్ ఆన్స్ హైస్కూల్ లో ఆటలపోటీలు జరుగుననీ తర్వాత అల్పాహారం,అనంతరం 10 నుంచి 2 వరకు ప్రార్ధన తో ప్రారంభించి వివిధ కార్యక్రమాలు గతంలో హైస్కూల్ లో పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులుకు సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,ఉపన్యాసాలు,మధ్యాహ్నం విందు తర్వాత పూర్వ విద్యార్థులతో ముచ్చట్లు,ఫొటోలు, వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందనీ అన్నారు.ఈ శతాబ్ది ఉత్సవాలుకు విద్యాశాఖా మంత్రిని పిలిచామనీ ,కానీ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడంతో ఆయన ఉత్సవాలకు హాజరు కారనీ చెప్పారు. హైస్కూల్ నుమోడల్ హైస్కూల్ ను చేయాలనీ ఉద్దేశ్యం తో పాత విద్యార్థులు ఉన్నారనీ చెప్పారు. 1974 లో 50 సంవత్సరాల పండుగ జరిపామనీ, మళ్ళీ 100 సంవత్సరాల ఉత్సవాలు చేస్తున్నామనీ అన్నారు. చైర్మన్ గా గంటా ఉన్నారనీ చెప్పారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఎంతో మంది విదేశాలలో ఉన్నత పదవులలో ఉన్నారనీ తెలిపారు.ఈ సమావేశంలో అధ్యక్షులు గాడు అప్పలనాయుడు,సెక్రటరీ మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారి పూసర్ల శ్రీనివాస్,కన్వీనర్స్ హైస్కూల్ హెచ్.ఎం రమణ, మైలపల్లి షణ్ముఖరావు, కాళ్ల సన్నీ, ఎం.వి పార్వతీశం, ఉమా, దారపు అప్పారావు, ఎల్.ఆదినారాయణ, కె.నాగేశ్వరరావు, మారోజు గోపి ,చౌదరి సత్యారావు,ఎచ్చెర్ల హరి,ఎం. శంకర్, కంటుభుక్త ముత్యాలరావు , పి.దేవానంద్, కె.సన్నిబాబు, బోని సంజీవరావు, పి. నర్సింగ రావు, టి.భీమారావు, అత్తిలి సత్యనారాయణ, ఎల్.ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**భీమునిపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్ :**

భీమిలి పట్టణంలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత నారికేల్ల ఫల రస అభిషేకములు, హోమం , అమ్మవారికి విశేష పూజ ఆలయ ప్రధానార్చకులు వెలవలపల్లి సత్యసాయి శంకర్ శర్మ గారి పర్యవేక్షణలో పూజలు నిర్వహించినారు. మధ్యాహ్నం పుర ప్రజలందరికీ (సుమారు 2500) మందికి నారాయణ సేవ (భోజనములు) నిర్వహించినారు. సాయంత్రం 6 గంటలకు దీపోత్సవ కార్యక్రమం మరియు భీమునిపట్నం శ్రీహరి కుసుమాంబ కోలాటం టీం వారిచే కోలాటం నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పూసర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బోండా బాలాజీ, కోశాధికారి మాదా వెంకట జగన్నాథ్ గుప్తా. ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు, న్యాయవాది , ముమ్మిడిశెట్టి సునీల్ , కార్యదర్శి ఉసిరికల విశ్వేశ్వరరావు, కోశాధికారి వెంకటేష్, వాసవి ప్రార్థన మందిర సంఘ అధ్యక్షులు కట్టమూరి రమణారావు, కార్యదర్శి కంచర్ల కామేష్, కోశాధికారి బొండా కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు పోలిశెట్టి వెంకటరమణమూర్తి , న్యాయవాది పోలిశెట్టి వెంకటేష్, భీమునిపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదా వెంకట పార్వతీశం, మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు, కొత్త రామకృష్ణ,గుగ్గిళ్ళ కృష్ణశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# కొరువాడ లో ఘనంగా రాముల వారి తీర్థం.



**కే కోటపాడు, జనవరి 31 (మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం లోని కొ రువాడ గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిపారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండి గ్రామస్తులంతా రామాలయంలో పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం గుర్రపు పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. గ్రామంలో ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కలకలలాడింది. రాత్రికి రామాలయం వద్ద సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గ్రామ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి ఆధ్వర్యంలో మరియు గ్రామ కమిటీ సభ్యులు నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ చీపురుపల్లి రామారావు, ప్రస్తుత ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చీపురుపల్లి అచ్చి బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులు లలో ఆరోగ్య సమస్యలు తలేత్త కుండా అప్రమత్తం గా ఉండాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి టి. జగన్మోహన్ రావు







**పార్వతీపురం,జనవరి31, మేజర్ న్యూస్ :**

వసతి గృహ విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు.16వ వార్డులో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు.సిక్ రూమ్ తనిఖీ చేసి అక్కడ అనారోగ్య సమస్యతో ఉన్న విద్యార్థుల ఆరోగ్య స్థితి పరిశీలించారు.వారికి అందజేసిన చికిత్స,వైద్య పరీక్షల వివరాలపై వసతి గృహ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సిక్ రూమ్ లో మందులు తనిఖీ చేసారు.సిక్ రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని వసతి గృహ హెల్త్ స్టాఫ్ ను ఆదేశించారు.విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ లో ఏ విధమైన ఆరోగ్య సమస్యలు గుర్తించారు సంబంధిత వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీసి స్క్రీనింగ్ వివరాలు రికార్డులో పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి ఎవరికైనా ఆరోగ్య సమస్యలున్నాయా అని అడిగారు. చర్మ సంబంధిత సమస్యలు తెలియజేయగా వారిని పరిశీలించి ఏ విధమైన చికిత్స అందిస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి విద్యార్థుల్లో గుర్తించిన ఆరోగ్య సమస్యలు నయమయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ చూపి పర్యవేక్షణ చేయాలన్నారు. ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు లభ్యత తెలుసుకొని విద్యార్థుల్లో రక్తహీనత లేకుండా సమిష్టి కృషి చేయాలన్నారు.విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.చిన్న మోహన్ రాయుడు,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,వైద్య సిబ్బంది నారాయణమ్మ,హాస్టల్ హెల్త్ స్టాఫ్ శ్రీరంజని,అనూష,తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు ప్రమాదాలు కు పిలుపు లు

## -జిల్లా రవాణా శాఖాధికారి ఎ.వరప్రసాద్

**పార్వతీపురం, జనవరి 31 మేజర్ న్యూస్ :**

మలుపు ప్రమాదానికి పిలుపులని జిల్లా రవాణా శాఖ అధికారి ఏ. వరప్రసాద్ పిలుపునిచ్చారు.జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ప్రమాదకర మలుపుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ప్రమాదకర మలుపుల వద్ద ద్విచక్ర, నాలుగు చక్రాల, భారీ, అతిభారీ వాహనాల వలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని కూనేరు - రామ భద్రపురం రోడ్డులో మరిపి వలస, అర్తం, కోటిపం 2, గంగరేగివలస, గుమడ, కొమరాడ వద్ద గల 7వ ప్రమాదకర మలుపు వద్ద సహాయ ఇంధన శకట తనిఖీదారు, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కురుపాం మండలం తోటపల్లి - గునుపురం రోడ్డులో జట్టు ఆశ్రమం దగ్గర, గిజబ మరియు పూతికవలస దగ్గర 3వ ప్రమాదకర మలుపు వద్ద సహాయ ఇంధన శకట తనిఖీదారు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ఇంధన శకట తనిఖీదారు జి.సత్య నారాయణ, కురుపాం, గరుగుబిల్లి, కొమరాడ, సీతానగరం ఎస్ఐలు నారాయణ, రమేష్ నాయుడు,నీలకంఠం, రాజేష్ కుమార్, ఆర్ అండ్ బి ఏఈఈలు రాజేందర్ కుమార్, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టాలి

## -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :**

మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను సొంతం చేసుకోవచ్చుని, ఆధ్యాత్మి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణంలోని ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు. శాంతిని కోరుతూ నిర్వహించిన హోమం, ఇతర పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని భక్తులతో కలిసి పూజ చేశారు.ఆత్మార్పణ దినోత్సవం ను ఆర్య వైశ్యులు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని, ప్రతి కార్యక్రమాన్ని శాస్త్రవేత్తంగా నిర్వహించడం ఆర్యవైశ్యుల భక్తి భావనికి అర్థం పడుతుందిని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు, కన్యకా పరమేశ్వరి భక్తులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన జడ్జి సియాజ్ ఖాన్.

**నర్సీపట్నం జనవరి 31 మేజర్ న్యూస్:**



నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్. సబ్ సబ్ జైలను సందర్శించి ఖైదీలుకు అందించే ఆహారము వసతులు పరిశీలన చేశారు. రికార్డులు తనిఖీ చేసి ఖైదీలకు ఎట్టి వ రి స్థి త ు ల్లో న ూ ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సక్రమంగా ఉండేలాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖైదీల్లో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని జై సిబ్బందిని ఆదేశించారు ఖైదీలతో మాట్లాడుతూ ఆవేశంలో నిర్ణయాల వలన కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుందని ప్రతి ఒక్కరు ఆలోచించి మంచి పరివర్తన కలిగి ఉండాలని సూచించారు.

# ఆనందపురం జనవరి 31 మేజర్ న్యూస్

## -ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన కాకుండా పెన్షన్లు, పంపిణీ చేయాలి ఎంపీడీవో జానకి




**ఆనందపురం జనవరి 31, మేజర్ న్యూస్ :**

ఆనందపురం_ మండలో 18 సచివాలయ పరిధిలోని 8632 సామజిక భద్రత పెన్షన్లకు గాను రూ. 3,66,50,500/- నగదు నేడు అనగా తేది: 01.02.2025 ఉదయం 6.00 గం: నుండి సచివాలయ సిబ్బంది చేత మాసం ఫిబ్రవరి నెల పెన్షన్లు పంపిణి చేయడం జరుగుతుందని, ఎమ్మెల్సీ ఎలక్షన్ మోడల్ కోడ్ అమలులో ఉన్నందున, కోడ్ ఉల్లంగన జరగకుండా పెన్షన్ల పంపిణి జరపాలని సిబ్బందికి ఆనందపురం మండల ఎంపీడీవో జానకి ఆదేశాలు జారీ చేశారు.

# అనాధుడు, అనారోగ్యు డైయిన కెన్సర్ వ్యాధి గ్రాస్తునికి ఆర్ధిక సాయం అందజేసిన జనసేన

## -మానవత దృక్పథంతో సహాయం చేయండి



**కొయ్యూరు జనవరి 31మేజర్ న్యూస్ :**

గత మూడేళ్లుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో మంచం పట్టిన గోకిరి శ్యాం ప్రకాష్ కు కొయ్యూరు మండలం జనసేన పార్టీ తరపున వైద్యసేవల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మంచి మనసుతో క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా మండల జనసేన పార్టీ నాయకులు కోరారు. గతంలో టిడిపి పార్టీ యువనేత సహాయ సహకారాలతో హాస్పిటల్లో చికిత్స చేయించారు . అప్పటిలో కొంతమంది దాతలు చేసిన ఆర్థిక సహాయంతో అయిదారు కిమో తెరిఫి చికిత్స చేయించారు. బాగోగులు చూసుకునే నానమ్మ, నాన్న చనిపోవడంతో శ్యాం ప్రకాష్ అనధికా మిగిలాడు. ఆర్థిక కొరత కారణంగా ఏడాది నుండి కీమోతెరపియా చేయించుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నాడు. మనసున్న దాతలు దయతో విరిగా విరాళాలు అందించి బాలుడిని ఆదుకోవాలని కోరుతున్నాం. అలాగే ఈ విషయాన్ని పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ ఒంపూర్ గంగులయ్య దృష్టికి తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తాం అంటూ జెనసేన నాయకులు హామీ ఇచ్చారు . కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబు, కాబోయే మండల ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు , జిపి స్కూల్ చైర్మన్ పీటా సుధీర్ బాబు, కాబోయే మండల ఉపాధ్యక్షుడు పూర్రా రాజేష్, మండల ప్రధా కార్యకర్త నాగేంద్రబాబు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి, రాఘవ రాజు బంగారు బాబు అదేవిధంగా రాజేంద్రపాలెం యూత్ ఈరోజు సాయిబాబు మొదలగు వాళు పాల్గొన్నారు!

# గడ్డి వాము నుంచి జారిపడి వ్యక్తి మృతి.!

## -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై లోకేష్ కుమార్.!



**మెరకముడిదాం జనవరి 31 మేజర్ న్యూస్.**

మెరకముడిదాం గ్రామానికి చెందిన చెందిన బాలి గౌరినాయుడు ట్రాక్టర్ పై నుండి జారిపడి మృతి చెందినట్లు బుధ రాయవలస పోలీసులు తెలిపారు. పోలీసులు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.శుక్రవారం మృతుడు గౌరి నాయుడు మంత్రి సత్యం పొలంలో ట్రాక్టర్ పై గడ్డి లోడు చేయుటకు వెళ్లాడు. గడ్డిని లోడు చేస్తున్న సమయంలో కట్టులు కడుతుండగా, సోమలింగాపురం గ్రామానికి ట్రాక్టర్ డ్రైవర్ ఆబోతుల.వెంకటరమణ ట్రాక్టర్ ను ఒక్క సారిగా ముందుకు జరపగా గడ్డి వాము నుంచి పడిన బాలి. గౌరి నాయుడు తలకు గాయమై మృతి చెందినట్లు బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జీవితం లో ఏదైనా సాధించాలంటే నిరంతర శ్రమ అవసరం.



**పలాస,జనవరి 31,మేజర్ న్యూస్.**

విద్యార్థులు తమ జీవితంలో ఎదైనా సాధించాలంటే పక్కా ప్రణాళికతో పాటు నిరంతర శ్రమ అవసరమని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ ఆర్.జె.రత్నాకర్ అన్నారు.పలాస మండలం రామకృష్ణా పురం శ్రీ సత్యసాయి విద్యావిహర్ లో శుక్రవారం నూతన భవన సముదాయం మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ కన్వీనర్ హెచ్.జె దొర,ఎస్.జి.చలం,శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్ర,జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు,జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయం,ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ప్రిన్సిపల్ ప్రీతీ చౌదరి తోపాటు సాయి భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రత్నాకర్ మాటలాడుతూ.. ఈ స్కూల్ మరింత అభివృద్ధి చెందాలని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సపోర్ట్ నిరంతరం ఉంటుంది అని చెబుతూ..ఇంత తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి చెందడం భగవాన్ శ్రీ సత్యాసాయి బాబావారి దివ్యానుగ్రహం వల్లే సాధ్యమని అన్నారు.విద్యార్థులు మంచి నడవడిక అలవర్చుకోవాలని తద్వారా ఇటు పాఠశాల కు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# బాలకుమారి ని విధుల్లోకి తీసుకొని, పెండింగ్ జీతాలు ఇవ్వాలి



<u>పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :</u>

పంచాయితీ కార్యదర్శి గిరిజన యువతీ మండంగి బాలకుమారిని విధుల్లో కి తీసుకుని బకాయి జీతాన్ని చెల్లించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్బతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం, చిన్నగోర కాలనీ పంచాయతీ కార్యదర్శి, గిరిజన యువతి అయిన మండంగి బాల కుమారి శుక్రవారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బాధిత పంచాయతీ కార్యదర్శి, భర్త, కుటుంబ సభ్యులతో కలిసి విలేఖరులతో మాట్లాడారుపంచాయతీ కార్యదర్సులకు జరిగిన సాధారణ బదిలీల్లో బాలకుమారికి మొదట బామిని మండలం, కొరమ గ్రామ పంచాయతీ కి బదిలీ చేసారని కానీ రిలీవ్ చేయలేదని,తరువాత జరిగిన బదిలీల మార్పుల్లో చిన గోర కోలని పంచాయతీ కి తిరిగి బదిలీ చేసారని కానీ వీరఘట్టం ఎం పీ డి ఓ బాలకుమారి ని విధుల్లోకి తీసుకోలేదని, జిల్లా అధికారులు నాలుగు నెలలైన ఇంకో చోట విధుల్లోకి తీసుకోకుండా, జీతాలు లేకుండ చేస్తూ నిర్లక్ష్యం గా ఉన్నారని రంజిత్ కుమార్ వివరించారు.తక్షణమే బాలకుమారి కి విధుల్లోకి తీసుకొని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.బాలకుమారి మాట్లాడుతూ సమస్యను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లకు,రెండు జిల్లాల పంచాయతీ అధికారులకు, తెలిపిన పరిస్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.తనకు విధులోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.నాలుగు నెలలుగా జీతాలు లేక, విధులు లేక నానా అవస్థలు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసారు.

# ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపండి.

## -జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



<u>విశాఖపట్నం జనవరి 31:</u>

జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీలో వివిధ హెూదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న 11 మంది జీవీఎంసీ అధికారులను, ఉద్యోగులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. తదుపరి ఉద్యోగ విరమణ పొందిన పర్యవేక్షక ఇంజినీరు కె.రామమోహనరావు, ప్రాజెక్ట్ ఆఫీసరు బి.రమణమ్మ, సీనియర్ అసిస్టెంట్ వై.మల్లేశ్వరరావు, పి.హెచ్. వర్కర్లు కె.సోమయ్య, పోలమ్మ, ఎన్.ఆదినారాయణరావు, పి.పెద్దఅప్పిలి, ఎమ్.టి.ఎస్ ఉద్యోగులు బి.పాపారావు, పి.అప్పారావు, బాల్యం టీచరు ఎమ్.అన్నమ్మని , ఆయా ఎమ్.సత్యవతి లను అదనపు కమిషనర్ పూలమాలతో సత్కరించారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును 66 లక్షల 5 వేల 732 రూపాయలను ఆయన అందించారు.

ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో జోన్-1 జోనల్ కమీషనరు ఎమ్.వి.డి ఫణిరామ్, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, పర్యవేక్షక ఇంజినీర్లు శాంసన్ రాజు, సంపత్ కుమార్, గోవిందరాజులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, లక్ష్మోజి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరు అప్పలనాయుడు, సూపరింటెండెంట్లు రియాజ్, వి.సన్యాసిరావు, మణిభూషన్, హెన్నా, తేజవతి, రిటైర్ ఉద్యోగస్తుల సంఘ సభ్యులు అనిల్ కుమార్, అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.పౌర సంబంధాల అధికారిజివిఎంసి

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో ఫెయిల్.

## - మాజీ మంత్రులు బొత్స, అంబటి.



<u>కసింకోట(అనకాపల్లి), జనవరి 31, మేజర్ న్యూస్:</u>

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. కాశింకోట లోని శుక్రవారం ద వైబ్ కన్వెన్షన్ హాల్లో అనకాపల్లి పార్లమెంటరీ వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎనిమిది మాసాలకే కూటమి ప్రభుత్వం కుళ్ళిపోయిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఇస్తానని విద్యార్థులను తల్లులను మోసం చేశాడని అన్నారు. అలాగే గతంలో 2014 ఎన్నికలలో రుణమాఫీ చేస్తానని మహిళలను ఆశపెట్టి నిరాశపరచాడని విమర్శించారు. చంద్రబాబు పాలనలో 8 నెలలకి లక్ష కోట్లు అప్పు చేశాడని, పింఛను, ఒక సిలిండర్ తప్ప రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేదన్నారు. రాష్ట్రంలో 420 ఎవరైనా ఉన్నారంటే ఒక చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు. టీచర్లకు సిపిఎస్ ఇస్తానని నమ్మించి గొంతు కోశాడన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత చేయలేనని చేతులెత్తేసారని ఎద్దేవా చేశారు. నారా లోకేష్ సూట్ కేసులు తీసుకోవడానికే గాని రాజకీయాలకు పనికిరాడని అన్నారు. 8 నెలలకే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. వైసిపి పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేస్తే మళ్లీ జగన్ను ముఖ్యమంత్రి చేయాలని ధ్యేయంతో పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు చెప్పారు. వైసిపి కార్యకర్తలను కూటమి నాయకులు ఇబ్బంది పెడుతున్నారని, వైసీపీ కార్యకర్తలకు వైసీపీ అధినాయకత్వం దన్నుగా ఉంటాదని, ఎవరు భయపడవద్దని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మసాలా భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదిప్ రాజ్, కంబాల జోగులు, నాయకులు బొడ్డేడ ప్రసాద్, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎన్డీఏ ప్రభుత్వం

## -సీఎం చంద్రబాబుకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కృతజ్ఞతలు



<u>పరవాడ,జనవరి31, మేజర్ న్యూస్</u>

సింహాచలం పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు విజయవాడలో సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల భూ సమస్యపై సమావేశం సందర్భంగా పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు అన్నారు.

# పెదముషిడివాడ గ్రామంలో ల్యాండ్ పూలింగ్ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పంచకర్ల



<u>పరవాడ, జనవరి31, మేజర్ న్యూస్:</u>

పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో గత ప్రభుత్వంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా 63, 13, 430, 450 సర్వ్ నెంబర్ లో 193 ఎకరాలు ఇవ్వటం జరిగింది. కానీ గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ హక్కు కలిపించలేదు. ఈ సమస్య ను పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లారు. ఈ సమస్య నీ 10 రోజులో పరిస్కరిస్తా అని ఎమ్మెల్యే పంచకర్ల హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్, జనసేన నాయకులు బుగిడి రామ గోవింద్, మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్, జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఎంపీటీసీ ఒమ్మి వెంకట్రావు, కరణం నర్సింగరావు,బోండా అచ్చిబాబు, గోంతిన నాగేశ్వర్, నరసింహ మూర్తి,బలిరెడ్డి సతీష్, రావాడ శివశంకర్ దేవుడు, మాణిక్యం,మడక ప్రసాద్, హేమంత్ అలాగే ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి మాతకు కుంకుమ పూజ నిర్వహించిన వాసవి క్లబ్ సభ్యులు.



<u>పరవాడ, జనవరి 31, మేజర్ న్యూస్:</u>

వాసవి జాగృతి పరవాడ క్లబ్లో శుక్రవార%శీ% ఆర్యవైశ్య ఇంటి ఆడపడుచు అయిన వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా వాసవి జాగృతి పరవాడ క్లబ్బులు అమ్మవారికి కుంకుమ పూజ చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ పరవాడ ఆర్య వంకాయల కృష్ణ ప్రెసిడెంట్ , సెక్రటరీ ఆర్య ఎం మూల రాజు, ట్రెజరర్ ఆర్య కంకటాల రామకృష్ణ వాసవి జాగృతి పరవాడ క్లబ్ లో ఉన్న సభ్యులు పాల్గొన్నారు .పూజ అయిన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# సంకట మోచన గణపతి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట



<u>గాజువాక, జనవరి 31,మేజర్ న్యూస్</u>

సంకట మోచన గణపతి దేవాలయం నందు ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహామృత్యుంజయేశ్వరస్వామి ప్రతిష్ఠ,కలశాభిషేకము జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ధ్వజస్తంభ, శివలింగం ప్రతిష్ట లో భాగంగా శుక్రవారం నాడు గ్రామ పురవీధుల్లో శివలింగాన్ని ఊరేగించారు.సంకట మోచన గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మామిడి రంగనాథ్ , రూప దంపతులు (భాస్కర్ ప్లాస్టిక్స్),మహా మృత్యుంజయేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠను అన్నెపు రవిచంద్ర ,సాయికీర్తి దంపతులచే ప్రతిష్టించుకున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంత్రి రాజశేఖర్, తిప్పల దేవన్ రెడ్డి దంపతులు , 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీను,ముమ్మన మురళి, పల్లా చిన తల్లి, మంత్రి నరసింహమూర్తి, మంత్రి శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పదవి విరమణ



<u>అనకాపల్లి ప్రతినిధి ,జనవరి 31, మేజర్ న్యూస్:</u>

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల సి పి ఒ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ శుక్రవారం పదవీవిరమణ చేసిన వసంత రావును ఘనంగా సన్మానం చేస్తున్న సి పి ఒ రామారావు, సిబ్బంది తదితరులు

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : ఎంఈఓ శాంతారావు.



<u>నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్:</u>

నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు కంబకాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, నరసింగ నాయుడుపేట ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ, విద్యార్థుల బోధన సామర్థ్యాలను పరీక్షించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఉపాధ్యాయులు ఆసక్తికర బోధనను విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్ కృష్ణమోహన్, ఎం. వీర్రాజు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థినిపై దాడి ఘటన మంత్రి అచ్చన్న సీరియస్..



<u>శ్రీకాకుళం జనవరి 31 మేజర్ న్యూస్ :</u>

బాలికపై దాడి ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్.దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్పీకు ఆదేశం, బాలికకు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ వైద్యులకు ఆదేశం.శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చివరి ఏడాది బీఎస్సీ చదువుతున్న బాలికపై దాడి ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్గా స్పందించారు తక్షణమే ఈ ఘటనపై విచారణ చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు.దాడికి పాల్పడిన దుండుగలను తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీమహేశ్వరరెడ్డి తోనూ, శ్రీకాకుళం డీఎస్పీ వివేకానందతో చరవాణిలో మాట్లాడారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ అధికారిణికు ఘటనా సంస్థలంకు వెల్లి బాదితరాలతో మాట్లాడి నివేదిక అందించాలని ఆదేశించారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

# ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కి మద్దతు ఇవ్వండి.



<u>జలుమూరు జనవరి 31 మేజర్ న్యూస్:</u>

నరసన్నపేట, జలుమూరు మండలాలలో యుటిఎఫ్ ప్రతినిధులు ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ మాస్ క్యాంపెయిన్ శుక్రవారం నిర్వహించారు. నరసన్నపేట, జలుమూరు యూటీఎఫ్ ప్రతినిధులతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పర్యటించారు. యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కే విజయ గౌరీ కి మొదట ప్రాధాన్యత సూచించాలని యూటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# బాలికపై దాడి ఘటన.. నిందితులను కఠినంగా శిక్షించాలి

## -విశాఖ మెడికవర్ లో బాలిక కుటుంబ సభ్యులకు కృష్ణదాస్ పరామర్శ



<u>నరసన్నపేట, జనవరి 31 మేజర్ న్యూస్ :</u>

కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయంటూ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలో మహిళా కళాశాల విద్యార్థిని పై దాడి జరిగిందన్న సమాచారంతో ఆయన బాలికను ఆమె కుటుంబ సభ్యులను విశాఖలో మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ కరవు అవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దిశ చట్టం రక్షణగా ఉండేదని, ఫోన్ కదిపితే పోలీసులు రక్షణగా ఉండేవారని గుర్తు చేశారు. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు అధ్వాన్న పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఘటన పై సమగ్ర దర్యాప్తు చేయాలని, తప్పు చేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కృష్ణ దాస్ పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలన



**బాడంగి, జనవరి 31, మేజర్ న్యూస్:** మండలం లో లక్ష్మీపురం మరియు కామన్నవలస గ్రామంలోని జరిగే ఉపాధి హామీ పనులు క్షేత్ర స్థాయి లో శుక్రవారం ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ పరిశీలించారు లక్ష్మీపురం బౌండరీ ట్రెంచేస్ పని నీ పరిశీలించి ఈ గ్రామపంచాయతీ లో 51 మంది ఉపాధి హామీ వేతనదారులు హాజరవడం జరిగింది.కమన్నవలసలో ఛానల్ వర్క్ చేయటం జరిగింది. ఇందులో 137 మంది హాజరు కావటం జరిగింది.వేజ్ సీకర్ తో మాట్లాడుతూ ఇచ్చిన కొలతల ప్రకారం పని చేసి మన మండలం గరిష్ఠ వేతనం పొందేలా ఉండాలని ఆయన సూచించారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300/- రూపాయలు గరిష్ఠ వేతనం రావాలి .కనుక ఇచ్చిన కొలతలను ప్రకారం తుచ తప్పకుండా పని చేయాలి అని ఆయన అన్నారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

**మక్కువ, జనవరి 31, మేజర్ న్యూస్ :-** మండలంలో 21 గ్రామపంచాయతీలో శుక్రవారం నుండి ప్రారంభమైన ఉపాధి పనులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో ఉపాధి పనులు జరుగుతున్న తీరును , మస్టర్ల వెరిఫికేషన్ ను ఎంపీడీవో డిడి స్వరూపరాణి కవిరిపల్లి తుమ్మేకల బందలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి పనులు ప్రారంభమైన శుక్రవారం




తొలి రోజున మండలంలో గల 21 గ్రామపంచాయతీ నుండి 3254 మంది వేతన్దారులు హాజరైనట్టు తెలిపారు. ప్రస్తుతం భూ అభివృద్ధి , ఫారం పాంట్స్ , ట్రెంచ్ వర్కులు , కాలువలు , ట్యాంక్ వర్క్స్ పనులు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కవిరిపల్లి తుమ్మెకుల బందలో జరుగుతున్న ఉపాధి పనులకు హాజరైన వేతనదారులు సంబంధించి మాస్టర్ వెరిఫికేషన్ ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. ఈ చెరువు పనులు గాను వేతన దారులు 60 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంట ఏపీవో ,శంబంగి ఈశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

# టిడిపి కార్యకర్తకు కుటుంబానికి ప్రమాద భీమా..

**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** పోలాకి మండలం,అంపలాం పంచాయతీ,రాజరాంపురం గ్రామం చెందిన మైలపిల్లి గురుదేవి సింగపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించడం జరిగింది, ఈమె టీడీపీ సభ్యత్వం (2022-2024)లో



తీసుకోవడం జరిగింది, కార్యకర్త మరణానికి తెలుగుదేశం పార్టీ తరఫున అందించే ప్రమాద భీమాను వారి కుటుంబానికి చెందిన అప్పలరాజుకు శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి చేతుల మీదుగా 2,00,000(రెండు లక్షలు )రూపాయల ప్రమాద భీమాను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంపలాం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తండ్యాలవానిపేటలో కోడిపందేలు...

## - అదుపులోకి తీసుకున్న పోలీసులు..

**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** కోడి పందేల నిర్వాహకులకు పండగ సరదా ఇంకా తీరలేదు. నరసన్నపేట మండలంలో అక్కడక్కడ కోడి పందేల సందడి కొనసాగుతుంది. తాజాగా శుక్రవారం ఉదయం నరసన్నపేట మండలం దూకులపాడు పంచాయతీ తండ్యాల వానిపేట గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పందేల నిర్వాహకులను అదుపులోకి తీసుకొని వారి నుండి 36,286 రూపాయలు నగదు, నాలుగు పందెం కోడి పుంజులు, మూడు కీప్యాడ్ మొబైల్స్, మూడు ఆండ్రాయిడ్ మొబైల్స్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు.



# టిడిపి కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం...

## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్:** తెలుగుదేశం కార్యకర్త సంక్షేమానికి, కుటుంబానికి పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కార్యకర్తకు ఆసరాగా నిలిచేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రూపొందించిన కార్యకర్త సంక్షేమ భీమా కార్యకర్తల కుటుంబానికి ధీమా( ఆసరా ) ఇస్తుందని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలోపోలాకిమండలం,అంపలాం పంచాయతీ,రాజరాంపురం గ్రామానికి చెందిన మైలపిల్లి గురుదేవి ఇటీవల సింగపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆమెటీడీపీ సభ్యత్వం (2022-2024) తీసుకోవడం జరిగింది, కార్యకర్త కుటుంబానికి మంజూరైన ప్రమాద బీమా రెండు లక్షల రూపాయలను శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి నామిని అప్పలరాజు అందించారు.ఈ కార్యక్రమంలో పోలాకి మండల టిడిపి అధ్యక్షులు ఎం. వి. నాయుడు, అంపలాం టీడీపీ నాయకులు మైలిపల్లి త్రినాధరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సదాశివునికి అభినందనలు



**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** నరసన్నపేట లో వివిధ సేవా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తూ సామాజిక సేవలందిస్తున్న సామాజిక సేవాభిలాశి సదాశివుని క్రిష్ణకు శుక్రవారం, కలివరపుపేట షిర్డీ సాయి మందిరం భజన సేవా సంఘం సత్కరించింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కొండేటి పాపారావు, కార్యదర్శి అంపలాం వసంత కుమార్, కోశాధికారి వి. నాగేంద్ర, తాన్ని వల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి తోటలకు తెల్ల దోమల ఉధృతి

## గణనీయంగా పడిపోతున్న దిగుబడులు - లబో దిబో అంటున్న రైతులు







**పూసపాటిరేగ,జనవరి 31,మేజర్ న్యూస్:** తీరప్రాంతమైన పూసపాటిరేగ మండలంలో ఉద్యానవ నా పంట అయినా కొబ్బరి తోటలు విస్తారంగా ఉండడంతో రెండో కోనసీమగా గుర్తింపు ఉండేది. అటువంటి పచ్చదనంతో నిండిన కొబ్బరి తోటలు తెల్ల దోమలు ఉధృతి ఆశాజనకంగా పెరిగిపోవడంతో కొబ్బరి పచ్చదనం కాస్త మసకబారుతుంది. దీనితో కొబ్బరి దిగుబడులు పూర్తిగా పడిపోవడంతో తమ జీవనోపాధి ప్రశ్నార్ధకంగా మారింది అంటూ రైతులు గోడు వెల్లబోసుకుంటున్నారు. తీర ప్రాంతంలో ఇసుక భూములు కావడంతో రైతులు అధికంగా కొబ్బరి సాగునే జీవనోపాధిగా మలుచుకుంటున్నారు. తీర ప్రాంతంలో చింతపల్లి, కృష్ణాపురం, చౌడువాడ, రోలు చొప్పుడి, కోనాయపాలెం, గుంపాం, కొల్లాయి వలస, గోవిందపురం, బర్నికాం, లంకలపల్లి పాలెం రెవెన్యూ గ్రామక్షేత్రాలలో కొబ్బరి సాగు ఉంది. ఈ తీరప్రాంతమంతా కొబ్బరి పంటలతో పచ్చదనంతో నిండి ఉండడంతో రెండో కోనసీమగా కూడా ఈ ప్రాంతాలకు వచ్చే పర్యాటికలు ఆకర్షితులవు తుంటారు.అయితే ఇటీవల కొబ్బరి తోటలకు తెల్ల దోమ ఫోటో అధికంగా ఉండడంతో కొబ్బరి దిగుబడులు ఘననీయంగా పడిపోతున్నాయంటూ రైతులు ఆక్రందన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కో కొబ్బరి చెట్టుకు 80 కాయల వరకు దిగుబడులు వచ్చేవని తాజాగా ఒక్కో కొబ్బరి చెట్టుకు 20 కాయలు రావడమే గగనంగా మారింది అంటూ రైతులు చెబుతున్నారు. కొబ్బరి చెట్టుకు ఉన్న కొమ్మలకు ఉన్న ఆకులన్నీ తెల్ల దోమల పోటు వలన నలుపుగా మకరందంగా మారిపోవడంతో పాటు కొబ్బరి పిందెలు కూడా రాలిపోతున్నాయి. దీనితో రైతులు కొబ్బరి పంటలకు యాజమాన్య పద్ధతులను పాటించినప్పటికీ ఏం చేయాలో రైతులకు దిక్కుతోచని పరిస్థితి.వందలాది ఎకరాల్లో కొబ్బరిని సాగు చేస్తున్న రైతులు ఆర్థిక పరిపుష్టి పూర్తిగా దిగజారడంతో లబోదిబోమంటున్నారు. ఇక్కడ కొబ్బరి బొండాలకు బాగా గిరాకీ ఉండడంతో విశాఖపట్నం తో పాటు ఒరిస్సా, జార?ండ్ రాష్ట్రాలకు కూడా ఎగుమతుల అవుతుంటాయి. కొబ్బరి కి అధికంగా గిరాకీ ఉండడంతో ఒక్కో బొండాం రూ.20 నుంచి రూ.30 వరకు ధర పలుకుతున్న ప్రస్తుత తరుణంలో తెగలు ఉదిరితే అధికంగా ఉండడం వల్ల బొండాలు దిగుబడి పడి పోవడం వల్ల ఆర్థిక పరిపుష్టి సన్నగిల్లిందంటూ రైతుల అంటున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న కొబ్బరి పంటలు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి తరుణంలో ఉద్యానవన పంటల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి కొబ్బరి తోటల పీకులు ఉధృతి నివారణ చర్యలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలనే రైతులు కోరుతున్నారు.ఈ విషయమై ఉద్యానవన శాఖ జిల్లా ఉపసంఘాలకులు జమదగ్ని వద్ద ప్రస్తావించగా క్షేత్రస్థాయి కొబ్బరి తోటలను పరిశీలించి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వివరణ ఇచ్చారు.

# పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ తప్పని సరి

**బాడంగి, జనవరి 31, మేజర్ న్యూస్:** మండలం లో ని అన్నీ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ తప్పని సరిగా వేయాలి అని ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన పిన్నవలస స్కూల్ లో మధ్యాహన్న బోజన పథకాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదే స్కూల్ ని పరిశీలించినప్పుడు ఖాళీగా ఉన్నటువంటి స్థలంలో పిల్లలకు ఉపయోగపడే విధంగా ఆకుకూరలు గానీ కాయగూరలు గానీ వేసి ప్రకృతి వ్యవసాయ విధానాల్లో సాగు చేసి పిల్లలకి అందించినట్లయితే పోషక విలువలతో పాటుగా మంచి ఆరోగ్యం లభిస్తుంది అనే మాట ఆ స్కూల్ హెచ్ఎం తో చెప్పడంతో హెచ్ఎం వెంటనే స్పందించి ఆ ఖాళీ స్థలంలో తోటకూర పాలకూర చుక్కకూర సొరకాయ వంకాయ టమాటా వంటి కూరగాయలను పెంచడం జరిగిందని ఆయన అన్నారు అలాగే మధ్యాహ్న భోజన పథకం రుచి చూసి టెస్ట్ రిజిస్టర్ లో నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం తో పాటుగా ఉపాధ్యాయులు పేరెంట్ కమిటీ చైర్మన్ అలాగే మండల వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీ ఏమైంది?

## ముఖ్యమంత్రి గారు సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యేది ఎప్పుడు?

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యుగంధర్




**బొబ్బిలి, జనవరి 31: మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యుగంధర్ విమర్శించారు. శుక్రవారం బొబ్బిలి పట్టణంలో ఉన్న కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో జరుగుతున్నటువంటి ఏఐవైఎఫ్ జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని మెగా డీఎస్సీ ఊసే లేదన్నారు సుదీర్ఘ అనుభవం గల చంద్రబాబు నిరుద్యోగ యువతకు మాట ఇచ్చి తప్పడం బాధాకరమన్నారు. యువగలం పాదయాత్ర సమయంలో నారా లోకేష్ గారు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారని. మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన నిర్వహణలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. 20 లక్షల మందికి ఉద్యోగ కల్పన హామీ ఏమైందని. డీఎస్సీ కోసం అభ్యర్థులు వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకు పెట్టాల్సి వస్తుంది అన్నారు ఉద్యోగాలురావనే నిరాశతో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని. వారికిచ్చే 5000 జీతాన్ని 10000 రూపాయలు ఇస్తామని చెప్పిన పెద్దమనిషి వాలంటీర్లు అందరినీ రోడ్డును పడేశారని ఆరోపించారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బీసపు సాయికిరణ్ యాదవ్ వైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వాసు, కే అప్పన్న పలువురు యువకులు పాల్గొన్నారు.

# మందులు అందుబాటులో ఉంచుకోవాలి

## ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**సీతంపేట జనవరి 31 మేజర్ న్యూస్** ఐటీడీఏ పరిధిలోని పీహెచ్ సీ లలో రోగులకు అవసరమయ్యే మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన దోనుబాయి పీహెచ్ సీని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో బయో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు.అనంతరం సీతంపేటలోని పట్టుపురుగుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టుపురుగుల నుండి దారం తీసే విధానాన్ని పరిశీలించారు. పట్టు పరిశ్రమ ద్వారా వచ్చే ఆదాయము, కార్మికులకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కారిగూడలోని పట్టుపరిశ్రమకు సంబంధించిన షెడ్డు పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న మల్బరీ తోట సాగును పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో సెరికల్చర్ ఏడీ సాల్మన్ రాజు, వైద్యాధికారి భాను ప్రతాప్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కృత్యాధారణ బోధనతో మెరుగైన అభ్యాసన

## ఎంఈఓ, పి.దాలినాయుడు



**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖ అధికారి2 పి.దాలి నాయుడు శుక్రవారం మామిడి వలస కానుకుర్తివానిపేట ప్రాథమిక పాఠశాలలను, చిక్కాల వలస ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ నిర్వహించారు. పాఠశాలల రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు , మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన ఆయన విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు . వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కృత్యాధారణ బోధన ద్వారా బోధనోపకరణాల ఉపయోగించి ఆసక్తికర బోధనను విద్యార్థులకు అందిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని, విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా బడిబాట పడతారని ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా వీటిని అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# కార్యక్రమం రద్దు

## పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట, జనవరి 31మేజర్ న్యూస్** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రతీ సోమవారం సీతంపేట ఐటిడీఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అప్పటివరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడదని అన్నారు.కావున గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతులు సమర్పించుకోవడానికి సీతంపేట ఐటిడిఏకు ఎవ్వరూ రావద్దని పీవో కోరారు.

# కోడూరు హైస్కూల్‌లో సంకల్పం కార్యక్రమం

**బాడంగి, జనవరి 31, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామ హైస్కూల్ లో శుక్రవారం బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు ఆద్వర్యంలో విద్యార్థులు కు సైబర్ క్రైమ్ మరియు మత్తు పానీయాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించి నీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఆయన అన్నారు సంకల్పం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరగాళ్లు తో జర భద్రం అని అపరిచిత ఫోన్ కాల్స్ వచ్చేటప్పుడు మీ ఆధార్, బ్యాంకు ఖాతా నెంబరు వివరాలు తెలపవద్దు అని వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు బాడంగి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఏర్పాట్లను
# పరిసీలించిన అధికారులు

**లక్కవరపుకోట, జనవరి 31 మేజర్ న్యూస్ :**
త్వరలో లో జరగ నున్న వుత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబందించి ఎల్ కోట మండల కేంద్రం లోని జడ్పీ హై స్కూల్ లోని పోలింగ్ బూత్ ఏర్పాటు చేసారు శుక్రవారం రూమ్ నెంబర్ 73 ని ఎల్ కోట ఇంచార్జి ఎస్



ఐ శ్రీనివాసరావు డి టి రమేష్ ఇతర అధికారులు పరిశీలించారు ఎన్నిక సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగు నీరు టాయిలెట్స్ అందుబాటులో వున్నది లేనిది పరిశీలించారు ఎన్నిక సమయములో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డి టి రమేష్ తెలిపారు.

# మ్రోగిన ఎంఎల్ సి ఎన్నికల నగరానా

**- గొల్లపల్లి శ్రీ వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్ ను పరిశీలించిన డిఎస్పీ భవ్య రెడ్డి**



**బొబ్బిలి, జనవరి 31: మేజర్ న్యూస్:**
త్వరలో జరగనున్న ఎంఎల్ సి ఎన్నికల కు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి గొల్లపల్లి శ్రీ వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ ఎన్నికలకు సంబంధించి అక్కడ ఉన్న హైస్కూల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డిఓ రామ్మోహనరావు, ఎలక్షన్ డి.టి గౌరీశంకర్, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలించిన
## అధికారులు కోడ్ ఆఫ్ కాడక్టను
# పక్కగా అమలు చేయాలి

**రామభద్రపురం, జనవరి 31 మేజర్ న్యూస్ :**
వచ్చేనెల జరగనున్న ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కోడ్ ఆఫ్ కాడక్టను తప్పనిసరిగా అమలు చేయాలని తాసిల్దార్ ఆకుల సులోచన రాణి సూచించారు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లను శు క్రవారం ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే






ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని ఎటువంటి సభలు సమావేశాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు జెండాలు ఇతర కర్తపత్రాలు ప్రదర్శించరాదు అని తెలిపారు మండలంలో 78 ఓటర్లు ఉన్నారని వీరికి మండల కేంద్రంలో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రత్నం సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.

# గలావల్లి - ఉద్దవోలు
# బి.టి. రోడ్డుకు మోక్షమెప్పుడో
## రూ.3కోట్లతో మంజూరుకు ప్రతిపాదనలు

**తెర్లాం జనవరి 31(మేజర్ న్యూస్):**
పెరు మాలి ఆర్.ఆర్ రోడ్ నుంచి నెమ లాం మీదుగా గలావల్లి కు పోవు ఆర్. అండ్ బి రోడ్ కి మోక్షమెప్పుడో నని ఆయా గ్రామాల ప్రజలు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. సుమారు 17 కిలోమీటరు దూరం గల రోడ్



ఏర్పాటై సుమారు పదేళ్లు దాటినా రోడ్ గోతులుగా మారినా దాని తలరాత మారలేదని చుక్కవలస పాముల వలస సుందరాడ గ్రామాల ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు గోతులు పూడ్చడం తప్ప శా శ్విత రోడ్డుకు మోక్షం లభించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఉద్దవోలు గలావల్లి రోడ్ చాలా పెద్దది కావడం ఆ రోడ్ వలన సుమారు పది గ్రామాల ప్రజలు కు ఉపయోగ పడుతుంది అని అందుకు శా శ్విత రోడ్ మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని సంభందిత ఇంచార్జ్ అధికారి ఎ. ఈ అప్పలరాజు నీ వివరణ కోరగా 2023-24 ఆర్థిక సంవత్సరం లో ఉద్దవోలు గలావల్లి రోడ్ బిటి.వేసెందెందుకు రూ.3 కోట్లు తో ప్రతి పాదనలు తయారు చేసి మంజూరుకు పంపించడం జరిగిందని అన్నారు. అయితే ప్రస్తుతం మెంటేనెన్నస్ కింద ఆరోడ్ కి రూ.3లక్షల తో పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.

## పైప్ లైన్ మరమ్మతులును
# వేగవంతంగా పూర్తి చేయాలి
## అధికారులను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి జనవరి 31: మేజర్ న్యూస్:**
ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా పైపు లైన్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధించిన అధికారులు, సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మెయిన్ రోడ్డు, మార్కెట్ మరియు కంచర వీధి ఏరియాలలో పర్యటించారు. అనంతరం ఉదయం మస్తరు కార్యాలయానికి హాజరై పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు, అన్ని సచివాలయాల పారిశుధ్య కార్యదర్శులతో సమావేశమై డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. తదుపరి మెయిన్ రోడ్ ఏరియాలో రోడ్ల పైన చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు, మార్కెట్ ఏరియాలో పైప్ లైన్ మరమ్మత్తును త్వరితగతిన పూర్తి చేయించాలని మున్సిపల్ అసిస్టెంట్ నియర్ వారికి ఆదేశించారు, మార్కెట్ ఏరియాలో కాలువలలో పూడిక తొలగించాలని ఆదేశించారు, మార్కెట్ ప్రాంతం రద్దీగా ఉండే ప్రదేశం కావున ఏడు గంటల లోపే పారిస్థితి పనులు పూర్తయ్యేలా చూసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి తెలియజేశారు. కంచర వీధిలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.



## ఇద్దరు ఉద్యోగులకు
## ఉత్తమ సేవా పురస్కారాలు

**సారవకోట, జనవరి 31, మేజర్ న్యూస్:**
సారవకోట మండలంలో ఉత్తమ సేవలు అందించిన బద్రి పంచాయతీ కార్యదర్శి జి మురళి సార్వకోట పంచాయతీ కార్యాలయం డిజిటల్ అసిస్టెంట్ ఆర్ సంతోష్ కుమార్ లకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి సీతంపేట వారి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలు అందించారు మండల పరిషత్ ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ ప్రభాకర్ రావు సిబ్బంది తోటి పంచాయతీ కార్యదర్శులు బద్రి గ్రామస్తులు డిజిటల్ అసిస్టెంట్ పట్ల అధికారులు ప్రజలు తోటి డిజిటల్ అసిస్టెంట్లు అభినందనలు తెలియజేశారు.

# అరకులోయలో చలి ఉత్సవాలు ప్రారంభం

**అరకులోయ, జనవరి 31, మేజర్ న్యూస్:**
జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అందచందాల అరకులోయలో చలి పేరిట ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 31వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన అరకు చలి ఉత్సవాలు వచ్చేనెల2వ తేదీ ఆదివారం వరకు జరుగుతాయి. వరుసగా మూడు రోజులపాటు వైభవోపేతంగా నిర్వహిస్తున్న చలి పండుగను గిరిజన సాంప్రదాయ డోలును మ్రోగించి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు. 2020వ సంవత్సరంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చివరగా అరకు ఉత్సవాలు జరిగాయి. 5సంవత్సరాల తరువాత మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం చలి పేరుతో అరకులోయ ఉత్సవాలను నిర్వహిస్తోంది.

ఎముకలు కొరకే చలిగాలులు,దట్టంగా కురుస్తున్న పొగ మంచు మధ్య అరకు రైల్వే స్టేషన్ నుండి ఉత్సవ్ వేదిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు ఫైవ్ కే మారథన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మారథన్ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మారథన్ కార్యక్రమంలో విజయం సాధించిన వారందరికీ జిల్లా కలెక్టర్ మోడల్స్ అందజేశారు. మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా చేపట్టిన మినీ మారథన్ లో పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన లిట్టిగూడ గ్రామ గిరిజన బాలిక కొర్ర.జీవనతాన్య మొదటి స్థానంలో నిలిచి బహుమతిని అందుకున్నారు. ఈ బాలికను అల్లూరి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో,సబ్ కలెక్టర్ అభినందించారు. ఫైవ్ కే మారథన్ కార్యక్రమంలో పర్యాటకులు, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు,పలు రాజకీయ పార్టీల నాయకులు,వ్యాపారులు,ప్రజా సంఘాల నిర్వాహకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,కళాకారులు,పాత్రికేయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చలి పండుగలలో భాగంగా ఉత్సవ్ వేదిక వద్ద ఎనిమిది రాష్ట్రాలకు చెందిన కళాకారులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార,






వ్యవహారాలకు సంబంధించిన ప్రదర్శనలు ఇచ్చారు. అదేవిధంగా వివిధ



రకాల సాస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వినోద భరిత కార్యకలాపాలన్నీ వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్, హెలికాప్టర్ జాయ్ రైడ్, విభిన్న స్టాల్స్,పుష్ప ప్రదర్శన వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొమ్ము నృత్యాలు,కోలాటం, తప్పెట గుళ్ళు ఇలా అనేక గిరిజన సాంప్రదాయ నృత్యాలు చూపరులను కనువిందు చేశాయి. ఉర్రుతలూగించే కార్యక్రమాలలో ఐఏఎస్ అధికారులతోపాటు స్థానికులు,విద్యార్థులు వ్యాపారులు ఆనందంతో నృత్యాలు చేసి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అరకు చలి ఉత్సవ్ ప్రారంభకులు, అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ పర్యాటకాన్ని మరింతగా ప్రమోట్ చేసేందుకు అరకు ఫెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. చలి పేరుతో నిర్వహిస్తున్న ఉత్సవాల ద్వారా గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలను బాహ్య ప్రపంచానికి చాటి చెబుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఉత్సవ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని అల్లూరి జిల్లా కలెక్టర్ చెప్పారు.

## విద్యా రంగ ప్రగతి...
## ఉపాధ్యాయ సంక్షేమం కోసం
## రఘువర్మను గెలిపిద్దాం
### ఏపిటిఎఫ్ నాయకులు

**బొబ్బిలిరూరల్,జనవరి 31:మేజర్ న్యూస్:**
విద్యారంగ ప్రగతి , ఉపాధ్యాయ సంక్షేమం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యునిగా పి రఘువర్మను



గెలిపించాల్సిన అవసరం ఉందని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో ఏ పి టి ఎఫ్ జోనల్ సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జరుగనున్న శ్రీకాకుళం, విజయనగరం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలో ఆచార్య అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన అభ్యర్థి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త రఘువర్మ గెలుపుకోసం శక్తివంచనలేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంకురు జోగినాయుడు, సింహాచలం, కుందా శ్రీను, బండి రమేష్, శర్మ, రామ మూర్తి, చంద్రి నాయుడు లు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న
# ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట, జనవరి 31:మేజర్ న్యూస్:**
కూటమి ప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ఎల్.కోట లోని కోమటి వీధిలో గల వాసవి మాత అమ్మవారి ఆలయాన్ని ఈ శుక్రవారం శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి.సందర్శించారు ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని లలిత కుమారిని సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంగం సభ్యులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శిమ్మ సాత్విక్‌ను అభినందించిన
## వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు

**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్:**
నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ క్రికెట్ క్రీడాకారుడు సిమ్మ సాత్విక్ అండర్ 14 విభాగంలో మొదటి క్రికెట్ మ్యాచ్ లోనే తన సత్తా చాటి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా గుర్తింపు పొందడంపై వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు అభినందనలు తెలియజేశారు. పాండిచ్చేరిలో జరుగుతున్న అండర్ 14 క్రికెట్ పోటీలలో బాలుర విభాగంలో



ఆంధ్రప్రదేశ్ మొదటి ఇన్నింగ్స్ లో 9 వికెట్ల నష్టానికి 396 పరుగులు సాధించింది. ప్రత్యర్థి కేరళ జట్టు తన మొదటి విన్నింగ్ లో 10 వికెట్ల నష్టానికి 74 పరుగులతోను, రెండవ ఇన్నింగ్స్ లో ఆరు వికెట్ల నష్టానికి 144 పరుగులతోను రెండో రోజు ఆట ముగిసే సమయానికి శిమ్మ సాత్విక్ ఐదు వికెట్లు సాధించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్కు చెందిన సాత్విక్ మొదటి మ్యాచ్ లోనే అబ్బురపరిచే బౌలింగ్ తో ఐదు వికెట్లు సాధించి శ్రీకాకుళం జిల్లా పేరును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గుర్తింపును జాతీయస్థాయిలో చాటి చెప్పాడని, జరగబోయే క్రికెట్ మ్యాచ్లో మరిన్ని విజయాలు నమోదు చేసి, తన ప్రతిభ చాటాలని నరసన్నపేట వైఎంసిఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు సాత్విక్ ను ఆశీర్వదిస్తూ,ఆకాంక్షిస్తూ, అభినందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. కోచ్ శ్రీనివాస్ శిమ్మ సాత్విక్ ప్రతిభను అభినందించారు.

# ఘనంగా వాసవి మాత
# ఆత్మర్పణ దినోత్సవం



**రామభద్రపురం, జనవరి 31, మేజర్ న్యూస్:**
స్థానిక మండల కేంద్రం రామభద్రపురం లో ఆర్య వైశ్య కుల దైవం శ్రీ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం జరిగింది. ఆర్య వైశ్యులకు అధికారికంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని జీవో 181 విడుదల చేసినందుకు మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పొట్టా రామ, యువజన సంఘం అధ్యక్షుడు నడిపల్లి అన్నాజీ మరియు రేపటికోసం ఉమ్మడి విజయనగరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దాసరి లక్ష్మణరావు సీఎం నారా చంద్రబాబు నాయుడికి, ఐటీ మినిస్టర్ లోకేష్ కు ధన్యవాదములు తెలియచేశారు.

## వైభవంగా భూలోకమ్మ తల్లి
# ఆలయ ప్రతిష్ట



**సంతబొమ్మాళి, జనవరి 31, మేజర్ న్యూస్:**
మండలం నౌపడలో భూలోకమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్టా కార్యక్రమం మొదటిరోజు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్ర ఉచ్చారణతో హోమము కాల్చి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి రాజు దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు స్థలాల పొజిషన్ రద్దు





**సంతబొమ్మాలి, జనవరి 31,మేజర్ న్యూస్:** మండలంలో నౌపడ వైయస్సార్ కాలనీలో ఐదుగురుకి కేటాయించిన ఇల్లు స్థలాల పొజిషన్ రద్దు చేసినట్లు టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల 20వ తేదీన స్పందనలో గ్రామానికి చెందిన అనపాన. నగేష్ డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆర్డిఓ శుక్రవారం పరిశీలించారు. సాంఘిక సంక్షేమ నివాసానికి సంబంధించిన స్థలమని, దానికి తోడు తప్పుడు సర్వే నెంబర్ తో ఇల్లు స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల రద్దు చేసినట్లు తెలిపారు. ఆ స్థలం మొత్తం చదును చేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పంచాయతీ సిబ్బందికి ఆర్డిఓ ఆదేశించారు. అలాగ్గే వైయస్సార్ కాలనీ చివరలో ఉన్న లచ్చయ్య ఒడ్డు చెరువు ను పరిశీలించి.ఆక్రమణపై సర్వే చేసి ఆక్రమణలు వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఆర్డీవో తో పాటు ఆర్ ఐ ప్రసన్న, వీఆర్వో మంగులు, గ్రామ సర్వేయర్ శివాజీ ఉన్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపిక



**సారవకోట, జనవరి 31, మేజర్ న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం సార్వకోట మండలం క చెందిన గౌరి బంధ పంచాయతీ మాజీ సర్పంచ్ పల్లి కృష్ణమూర్తి పార్టీ పబ్లిసిటీ అధ్యక్షులుగా బుడిత గ్రామం కు చెందిన చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా జడ లక్ష్మణమూర్తి అనుపురం గ్రామానికి చెందిన ఎడ్ల రంగారావును వైయస్సార్ టి యు సి అధ్యక్షులుగా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా చిన్నకిట్టాలపాడు గ్రామానికి చెందిన బెల్లుకోలా దండాసిని వైయస్సార్ సిపి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రకారం వచ్చిన ఉత్తర్వుల ప్రకారం మాజీ డిప్యూటీ సీఎం శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాసు వీళ్లను సాలువలతో సన్మానించి అభినందించారు గ్రామ స్థాయి నుండి పార్టీకి బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు ఈ పదవులు పొందిన వారు మాపైనమ్మకంతో ఈ పదవులు ఇచ్చినందుకు జగన్మోహన్ రెడ్డికి కృష్ణదాసు కు అభినందనలు తెలియజేశారు.

## బాలికపై దాడి ఘటన..

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**విశాఖ మెడికవర్ లో బాలిక కుటుంబ సభ్యులకు కృష్ణదాస్ పరామర్శ**

**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయంటూ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలో మహిళా కళాశాల విద్యార్థిని పై దాడి జరిగిందన్న సమాచారంతో ఆయన బాలికను ఆమె కుటుంబ సభ్యులను విశాఖలో మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ కరవు అవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో



దిశ చట్టం రక్షణగా ఉండేదని, ఫోన్ కదిపితే పోలీసులు రక్షణగా ఉండేవారని గుర్తు చేశారు. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు అధ్వాన్న పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఘటన పై సమగ్ర దర్యాప్తు చేయాలని, తప్పు చేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కృష్ణ దాస్ పేర్కొన్నారు.

# ఎంఎల్సీ ఎన్నికల నియమావళి అమలు

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, 10వ తేదీ వరకు నామినేషన్ల సమర్పణ, 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని.. మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. 2024 డిసెంబర్ 30న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో శ్రీకాకుళం జిల్లా వరకు గాను 31 కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పరిధిలో 4829 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3275, కాగా మహిళా ఓటర్లు 1554 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని అధికారులు, నాయకులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకుగాను నోడల్ టీమ్లను ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా



పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన అనుమతులను వివరించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, టిడిపి నుంచి పీఎంజే బాబు, కాంగ్రెస్ నుంచి కెవిఎల్ఎస్.ఈశ్వరి, బీఎస్పీ నుంచి లాసా సోమేశ్వరరావు, వైయస్సార్సీపీ నుంచి రౌతు శంకరరావు, బిజెపి నుంచి సురేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు

# రథసప్తమి వేడుకలు వైభవం జరగాలి

**- తొలిసారి హెలికాప్టర్ టూరిజం - హెలికాప్టర్ నిర్వహణపై సమీక్ష - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్ న్యూస్:** అరసవిల్లి రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా నిర్వహించనున్న వేడుకలలో భాగంగా తొలిసారి హెలికాప్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో శు క్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనంగా శోభ యాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని, అలాగే డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో హెలికాప్టర్ నిర్వాహకులకు సైట్ చూపించడం జరిగింది. హెలికాప్టర్ నిర్వహణకు సంబంధించి చేపట్టవలసిన భద్రాతా చర్యలపై సమీక్షించారు. నిర్వహణకు సంబంధించి నిబంధనల విధిగా పాటించాలన్నారు. వెబ్సైట్ లో టికెట్ బుకింగ్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు, అలాగే ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. టికెట్ తీసుకున్న యాత్రికులు ఎలా హెలిపేడ్ కి చేరుకోవాలి, వారికి వేచి ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎపిఈపిడిసిఎల్ డచ్ బిల్డింగ్ వద్ద విద్యుత్ అందుబాటులో ఉండేలా, అలాగే మునిసిపల్ అధికారులు పరిసరాలు పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, డ్వామా పి డి సుధాకర్ రావు, కొవ్వాడ ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, జిల్లా విపత్తు నివారణ అధికారి మోహన రావు, ఎ ఈ సురేష్ సంబంధిత అధికారులు సిబ్బంది హాజరైయారు.

# ప్రపంచ పికిల్‌బాల్ లీగ్ 6వ రోజు..

## హైదరాబాద్ సూపర్‌స్టార్స్, డిల్లీ దిల్‌వాలేపై విజయం

**విశాఖపట్నం,జనవరి 31, మేజర్ న్యూస్:** ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్ 4-1 తేడాతో డిల్లీ దిల్‌వాలేపై తిరుగులేని విజయం సాధించింది. ఎడ్వర్డ్ ఇరిజారీ పురుషుల సింగిల్స్‌లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మాక్స్ ఫ్రీమాన్‌పై 24-9తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్‌లో సూపర్‌స్టార్లు ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్‌జారెక్‌తో కలిసి లుడోవికా స్కియాకీ అరంగేట్రం చేసింది. హైదరాబాద్‌కు తక్కువ స్కోరింగ్ అయినా 14-7 విజయాన్ని సాధించింది. పురుషుల డబుల్స్ హోరాహోరీ పోరులో హైదరాబాద్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. డిల్లీ నుంచి సెకండ్ హాఫ్‌లో పోరాటం ఉన్నప్పటికి, రాస్ విట్టేకర్, మాక్స్ ఫ్రీమాన్ 10-8తో కెంటా మియోషి, లియాండర్ లాజారోలను అధిగమించారు. లైన్‌లో టై కావడంతో.. మహిళల సింగిల్స్‌లో మదలీనా గ్రిగోరియు తన శక్తిని ఉపయోగించి అలెక్సా షల్‌ను 22-8తో ఓడించి, హైదరాబాద్‌కు విజయాన్ని అందించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో గట్టి పోటీ కనిపించింది. డిల్లీ ప్రయత్నాలు చేసినప్పటికి హైదరాబాద్ 11-9తో తమ ఆధిపత్యాన్ని చూపిస్తూ విజయాన్ని సొంతం చేసుకుంది. లీగ్ నిర్ణయాత్మక దశ వైపు వెళుతుండగా అందరి దృష్టి రేపటి పోటీపైనే ఉంది. ముంబై పికిల్ పవర్ బెంగళూరు జవాన్లతో తలపడుతుంది. పూణే యునైటెడ్ డిల్లీ దిల్‌వాలేతో తలపడుతుంది. ఇది పికిల్‌బాల్ పోటీలో మరొక ఉత్కంఠభరితమైన రోజు అని చెప్పవచ్చు.

## రూ.21 లక్షల వ్యయంతో

# సిసి రహదారులకు భూమి పూజ

**పనులను ప్రారంభించిన జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ**



**పూసపాటిరేగ, జనవరి 31, మేజర్ న్యూస్:** మండలంలోని అల్లాడ పాలెం పంచాయితీలో సిసి రహదారులకు భూమి పూజ కార్యక్రమాన్ని జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పంచాయితీకి రూ. 21 లక్షలు మంజూరు కాగా ఆ పనుల నిర్వహణ గాను జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాహన యంత్రాల ద్వారా పనులను లాంచనుగా ప్రారంభించారు. ప్రారంభించిన పనులను సరే వేగంగా నిర్వహించేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శివ స్పష్టం చేశారు.

# తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ర్.ప్రసన్న లత**

**కోటబొమ్మాళి, జనవరి 31, మేజర్ న్యూస్:** పిల్లలు చెడు అలవాట్లు తయారవడానికి కొంతవరకు పెద్దవారు కూడా కారణమని, పిల్లలు చేసే పనులపై దృష్టిని పెట్టాలని, చరవాణి (మొబైల్)ను పిల్లలు వినియోగిచేటప్పుడు వారిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బిఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. అమె శుక్రవారం వీధిబాలల దినోత్సవం సందర్భంగా అమె కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులతో సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వీధిబాలల దినోత్సవం చేసుకోవడం బాధాకరమని ఎక్కడ వీధిబాలల ఎవరికీ కనిపించిన వెంటనే 1098 నెంబర్ కు ఫోన్ చేసి వారిని అప్పగించాలని, లేదా సమీపంలో గల స్వచ్ఛంద సంస్థలకు, పోలీసువారికి అందించాలని తెలిపారు. ఎవరైనా భార్యాభర్తలు విడిపోయేటప్పుడు ముఖ్యంగా వారి పిల్లల మనస్సుపై చెడు ప్రభావం పడుతుందని, అదేవిధంగా పిల్లల ముందు పెద్దలు అసభ్య పదాలను వాడరాదని, పెద్దల ప్రవర్తనను పిల్లలు అనుకరిస్తారు కనుక చాల సమతౌల్యంతో పెద్దలు వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.పి. తిరుపతి, న్యాయవాధులు బి.నారాయణ రావు, తిరుమల రావు, నరసింహమూర్తి , మన్మధ రావు, వై.వెంకటరావు పూజారి వాసుదేవరావు, బి. జీవన్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపాడ పోలీస్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# పట్టణంలో దోమల నివారణకు చర్యలు

**- సూర్య కదనానికి స్పందించిన ఈఓ, పి. ద్రాక్షాయణి.**

**- కృతజ్ఞతలు తెలియజేసిన వీధివాసులు.**

**నరసన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో దోమల బెడద అధికమైందని చర్యలు చేపట్టాలని సూర్య దినపత్రికలో వచ్చిన కథనం మేరకు స్పందించిన మేజర్ పంచాయతీ ఈఓ, పి. ద్రాక్షాయిణి స్థానిక పంచాయతీ సిబ్బందిచే గాంధీనగర్, ప్రశాంతి నగర్ వీధులలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. పొగ వెదజల్లే యంత్రంతో వీధులలో సాయంత్రం నుండి రాత్రి వరకు ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యపై స్పందించిన ఈవో చర్యల పట్ల స్థానిక వీధివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. పందుల బెడద తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నామని దీనిలో భాగంగా పందుల పెంపకం దారులను హెచ్చరించడం జరిగిందని ఈవో తెలియజేశారు.



## ప్రభుత్వ మహిళా కళాశాల

# విద్యార్థినిపై దాడి



**శ్రీకాకుళం టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్** ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణంలో ఉన్న బీసీహాస్టల్ ప్రాంగణంలోని ఓ సందులో స్పృహ లేకుండా పడి ఉన్న . లక్ష్మి(20) అనే హాస్టల్ విద్యార్థిని ఒంటిపై తీవ్ర గాయాలతో పడి ఉన్న విద్యార్థిని..తోటి విద్యార్థినిలు చూసి సమాచారాం ఇవ్వడంతో విద్యార్థినిని చికిత్స నిమిత్తం కి తరలించిన హాస్టల్ సిబ్బందిఫిట్స్ వచ్చి పడిపోయిందంటోన్న హాస్టల్ వార్డెన్ పూర్ణ.తమ కుమార్తెకు ఫిట్స్ లేదని ఏదైనా అఘాయిత్యం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్న తండ్రి రమేష్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఏమి జరిగిందో పోలీసులే నిగ్గు తేల్చలంటోన్న తల్లిదండ్రులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలిసులు.బాధితురాలు స్పృహలోకి వస్తె ఏమి జరిగిందో తెలుస్తాదటోన్న పోలిసులు.ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోన్న బాధితురాలు లక్ష్మి స్వగ్రామం విజయనగరం జిల్లా సంతకవిటి మండలం కొండగూడెం.

## ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు

# దరఖాస్తు ఆహ్వానం

**శ్రీకాకుళం టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపబడుతున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 19 వ బ్యాచ్ ను జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఆకాశపు విజయకుమార్ గారు ఈ దినం ప్రారంభించినారు. తదుపరి బ్యాచ్



నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదిగా జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఏ. విజయకుమార్ గారు నేడు ఒక ప్రకటన లో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని మనవి.ఫీజు మరియు ఇతర వివరములకు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు 8074640792,7382923293.

# వీధి బాలలకు కొత్త ఉదయం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు**

**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్ న్యూస్:** వీధి బాలల రక్షణ, సంక్షేమం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ వద్ద ఉన్న వీధి బాలల సదనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సుమారు 72 మంది బాలలతో మాట్లాడుతూ మంచి భవిష్యత్తును




నిర్మించుకోవాలంటే క్రమశిక్షణకు తోడు నాణ్యమైన విద్య దోహదపడతాయని చెప్పారు. భిక్షాటన, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలంటే ఏమిటో స్పష్టంగా తెలుసుకొని ఉండాలని అన్నారు. చట్టాల పట్ల చిన్న వయసులోనే ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వీధి బాలల సదనంలోని పరిసరాలు, ఆహారం, వైద్య సదుపాయాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఐసిడిఎస్ పీడీ బి శాంతి శ్రీ మాట్లాడుతూ 1098 ద్వారా వివిధ సందర్భాల్లో నిర్వహించిన దాడుల్లో గుర్తించిన అనాథలైన బాలలను ఈ బాల సదన్ లు పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నాయని అభినందించారు. బాలలు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తగిన శిక్షణ, సహాయ సహకారాలను అందిస్తున్నామని వివరించారు. ఐసిపిఎస్ అధికారి రమణ, డి సీతారాములు, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 55వ యాత్ర ఉత్సవాలు

**సారవకోట, జనవరి 31, మేజర్ న్యూస్:** కిన్నెరవాడ గ్రామంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 55వ యాత్ర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నేడు శనివారం నుండి నాలుగు రోజులు కొనసాగును వినోద కార్యక్రమాలు ప్రదర్శింపబడును ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయం అర్చకులు కొరపాక సిద్దయ్య స్వామి శాస్త్రవేత్తంగా నిర్వహిస్తారు స్వామి వారి ఆలయం లో గ్రామంలో విద్యుత్ అలంకరణలతో అలంకరణలతో ప్రదర్శిస్తున్నారు గ్రామంలో ఎక్కడకు భక్తులు అనేకమంది ప్రముఖులు అనేకమంది ఈ యాత్ర మహోత్సవాలకు పాల్గొంటారు.



# ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు
# నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

## రథసప్తమికి ప్రత్యేక పార్కింగ్లు ప్రకటించిన పోలీసులు

శ్రీకాకుళం టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్

అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు ఫిబ్రవరి 2,3,4 తేదీలలో రాష్ట్ర పండుగ జరుగునున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా నిర్వహణ, భక్తుల దర్శనం,వాహనాల పార్కింగ్,ట్రాఫిక్ మళ్లింపు చర్యలపై శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పి కెవి రమణ మరియు డిఎస్పి సిహెచ్ వివేకానంద సంయుక్తంగా పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. రథసప్తమి వేడుకలు పురస్కరించుకొని భక్తుల 300(ఒక్కరికి),500(ఇద్దరు కి) రూపాయలలోదర్శనానికి అనుమతి,డోనర్, క్షీరాభిషేకం టికెట్లు ఉన్నవారు వారికి కేటాయించిన స్లాట్లు సమయాన్ని బట్టి దర్శనానికి రావాలని తెలిపారు.సామాన్య భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లును పర్యవేక్షించి పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని తెలిపారు శ్రీకాకుళం పట్టణానికి సింహద్వారం,కొత్త రోడ్డు, పెద్దపాడు కూడలలో నుంచి ప్రవేశ మార్గాలు ద్వార దర్శనం నిమిత్తం ప్రవేశానికి అనుమతి కల్పించామని అదే విధంగా నవభారత్ జంక్షన్ మీదుగా ఎగ్జిట్ అయ్యే మార్గాన్ని నిర్దేశించామని తెలిపారు.దర్శనం నిమిత్తం వచ్చే భక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు, క్యూ లైన్లు,వాహనాలు పార్కింగ్(కొయ్యన కన్నయ కొలనీ,ఏపిహెచ్బి కొలాని,అరసవిల్లి ఎంపీయుపి పాఠశాల,వాడాడ జంక్షన్) స్థలాలు,భక్తులు వచ్చే , వెళ్లే మార్గాలు, భక్తులు రద్దీ దృశ్య జిల్లా పోలీస్ యంత్రాంగం తీసుకున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, రెండు మూడు తేదీల్లో జరిగే సూర్య నమస్కారాలు, శోభయాత్ర, సాంస్కృతి కార్యక్రమాలు జరేగే ప్రదేశాలు ,వాటి పార్కింగ్ స్థలాలు, యొక్క పూర్తి వివరాలు శుక్రవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో పోస్టర్ల ద్వారా వెల్లడించారు.అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి భక్తులు అందరు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలు ప్రతి ఒక్కరు విధిగా పాటిస్తూ నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసి రథసప్తమి వేడుక జయప్రదంగా నిర్వహణకు ప్రజలు జిల్లా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం రథసప్తమి వేడుకలకు సంబంధించి ప్రవేశ, ఎగ్జిట్ మార్గాలు, వాహనాలు పార్కింగ్ స్థలాలు ,ట్రాఫిక్ మళ్లిపు చర్యలు, ఆలయం ఓవరాల్ రూట్ మ్యాప్, క్యూ లైన్లు,తదితర అంశాలు తెలియజేసే పోస్టర్లును అదనపు ఎస్పీ ఎస్పీ కేవీ రమణ, డిఎస్పి సిహెచ్ వివేకానంద, ఎస్బి సిఐ ఇమ్యాన్యువల్ రాజు,టౌన్ సిఐ పి పైడిపినాయుడు ట్రాఫిక్ సిఐ నాగరాజు, ఆవిష్కరించారు.

## నియోజకవర్గ బూత్కమిటీల అద్యక్షులుగా వినోద్

కోటబొమ్మాళి, జనవరి 31, మేజర్ న్యూస్:

టెక్కలి నియోజకవర్గ బూత్ కమిటీల అద్యక్షులుగా సింగుపురం వినోద్ నియమితులయ్యారు.ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్. జగన్మోహన్రెడ్డి, జిల్లా పార్టీ అద్యక్షుడు కృష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్, జిల్లా పార్టీ ఉపాధ్యాక్షులు అన్నెపు రామారావులు తనపై కొంచెం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో బూత్కమిటీల స్థాయి నుంచి కార్యకర్తలను భలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపి విజయానికి ఇప్పటి నుంచే కృషి చేస్తానని అన్నారు. నన్ను నియమించినందుకు వారికి ఎంతో రుణపడి ఉంటానని, నా పైన పెట్టిన భాద్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ భాద్యతలు అప్పజెప్పిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నలుగురు అరెస్టు

కోటబొమ్మాళి, జనవరి 31, మేజర్ న్యూస్:

ఈ మధ్యకాలంలో గంజాయి వికలాలు గురువుగారు జరుగుతుండడంతో స్థానిక పోలీసులు మండలం జర్జంగి సమీపంలో గల సాయిశాన్విక దాబాలో శుక్రవారం అక్రమంగా విక్రయిస్తున్న ఐదు కేజీలు గంజాయిని స్వాదీనం చేసుకొని సంబందిత నాలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్స్టేషన్లో విలేకర్లుతో మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం



మేరకు దాబా వద్ద తనిఖీలు నిర్వహించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. కేరళ నుంచి ఒడిస్సా వెళ్ళే ఒక ప్రవేటు బస్సు ప్రతి మంగళవారం, శుక్రవారం ఈ దాబావద్ద ఆగి భోజనాలు చేస్తుంటారని, అయితే దాబా యజమాని సారవకోట మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన కొల్లి బాలరాజుతో పాటు సమీపంలో ఉన్న ఒక గ్రాన్కెట్ పరిశ్రమలో పని చేస్తున్న రాజస్థాన్కు చెందిన మోహన్లాల్ జంగిల్, ఒడిస్సాకు చెందిన బిరేస్వర్ బిస్వస్లు గంజాయికి అలవాడు పడ్డారని, అయితే ఈ ప్రైవేటు బస్సులో పని చేస్తున్న కేరళకు చెందిన శ్రీజిత్ విజయన్ ఈ దాబాలో దాబా యజమాని బాలరాజు అనుమతితో గంజాయి సేవిస్తుండగా తమకు అలవాటు ఉందని మాకు కూడా సరఫరా చేయాలని కోరడంతో ఆయన ఒడిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి విరివిగా ఈ దాబా యజమానికి అందజేసుండేవాడని, అయితే తమకు అందిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో నిందుతులు పోలీసులను గుర్తించి పరారయ్యే ప్రయత్నంలో జర్జంగి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వారికి అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు నలుగురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చనున్నామని సిఐ తెలిపారు.

## మెలియాపుట్టిలో అమలు కాని ఎన్నికల కోడ్...!

మెలియాపుట్టి. జనవరి 31. మేజర్ న్యూస్ :

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ బుధవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో ఎన్నిక కోడ్ అమలులో ఉంటుందని




ప్రకటించారు. మెలియాపుట్టి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల కూడళ్లలో కూటమి నాయకుల ఫ్లెక్సీలు అలాగే కనిపిస్తున్నాయి. మెలియాపుట్టి, చాపర వసుంధర, కోసమాల, పట్టుపురం, మర్రిపాడు, గొప్పిలి, తోపాటు అన్ని గ్రామాల్లో కూటమి నాయకుల ఫ్లెక్సీలను తొలగించలేదు. నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయలేదు. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో మండల అధికారులు పనితీరు పై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మెలియాపుట్టిలో అమలు కాని ఎన్నికల కోడ్...!

మెలియాపుట్టి. జనవరి 31. మేజర్ న్యూస్ :

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ బుధవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో ఎన్నిక కోడ్ అమలులో ఉంటుందని ప్రకటించారు. మెలియాపుట్టి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల కూడళ్లలో కూటమి నాయకుల ఫ్లెక్సీలు అలాగే కనిపిస్తున్నాయి. మెలియాపుట్టి, చాపర వసుంధర, కోసమాల, పట్టుపురం, మర్రిపాడు, గొప్పిలి, తోపాటు అన్ని గ్రామాల్లో కూటమి నాయకుల ఫ్లెక్సీలను తొలగించలేదు. నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయలేదు. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో మండల అధికారులు పనితీరు పై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

**- 7 నుంచి మూడు రోజులపాటు - బ్రోచర్ విడుదల చేసిన రంగస్థలం కళాకారులు**

ఆముదాలవలస, జనవరి 31, మేజర్ న్యూస్



ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ఫిబ్రవరి 7 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు రంగస్థలం కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ తెలిపారు. ఇందుకు సంబంధించి బ్రోచర్ ను శుక్రవారం స్థానిక పాలపోలమ్మ తల్లి అమ్మవారి ప్రాంగణంలో కళాకారుల బృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలను వివరించారు. 7 వ తేదీ శుక్రవారం ఏడు గంటలకు ఎస్వీఎస్ స్కూల్స్ ఆముదాలవలస వారి సౌజన్యంతో శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం వారిచే "కొత్త పరిమళం" నాటిక మొదటి ప్రదర్శనగా అందించనున్నారు. అదే రోజు ఎనిమిది గంటలకు శ్రీ సాయి ఆర్ట్స్ సనపల అన్నాజీ సౌజన్యంతో "జనరల్ బోగీలు" రెండవ ప్రదర్శన ఇవ్వనున్నారు.

8 వ తేదీ రాత్రి 7 గంటలకు పాత్రుని పాపారావు సౌజన్యంతో విశ్వ శాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే 'స్వేచ్ఛ" నైతిక ప్రదర్శించబడును. అదే రోజు రెండో ప్రదర్శనగా పండు క్రియేషన్స్ వారిచే "పక్కింటి మొగు డు" నాటికి ప్రదర్శించమన్నారు. మూడవ ప్రదర్శనగా పి తాతయ్యలు సౌజన్యంతో అమరావతి ఆర్ట్స్ గుం టూరు వారిచే "చిగురు మేఘం" నాటిక ప్రదర్శించను న్నారు.9వ తేదీ రాత్రి మొదటి ప్రదర్శనగా మేకా శ్రీని వాస్ సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే "ఇంద్రప్రస్థం" నాటిక ప్రదర్శించనున్నారు. రెండో ప్రదర్శన అశోక పబ్లిక్ స్కూల్ సౌజన్యంతో ఈపు అప్పల స్వామి స్మారక నాటక సేవా సమాజం విజయనగరం వారిచే "8వ అడుగు" నాటిక తో పాటు మూడో ప్రద ర్శనగా" "నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత" ఇకను ప్రదర్శించనున్నారు. న్యాయ నిర్ణేతలుగా బరంపురం, చిలకలూరిపేట, గుంటూరు కళాకారులు వ్యవహరించమన్నారు. ఎంపిక చేసిన వారికి మొదటి, రెండవ, మూడవ, బహుమతులు కళారంగ ప్రముఖులచే అందించనున్నారు. ఈ బ్రోచర్ విడుదలలో పివి ప్రతాప్ కుమార్, పాత్రుని పాపారావు, అన్నాజీ రావు, రాములనాయుడు, కే సంజీవరావు, బొడ్డేపల్లి జనార్ధన రావు, బి వెంకటరమణ, రంగస్థలం కళా కారులు ఉన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

అరకులోయ, జనవరి 31, మేజర్ న్యూస్:

అరకులోయలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ వాసవీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబుతో కలిసి ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం రీజనల్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకుడుఎస్.దొన్నుదొర శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలో దైవ భక్తులైన ఆర్య వైశ్యులు శ్రీ వాసవీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది ఆర్యవైశ్యులు పలు పర్యాయాలు సమావేశమై నూతన ఆలయ నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించి అవసరమైన కసరత్తు ప్రారంభించారు.ఇందులో భాగంగానే నెల రోజుల క్రితం ప్రముఖులతో కలిసి ఆలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని గుర్తించారు. ఆ తర్వాత వేద పండితుల సూచనలను పరిగణలోకి తీసుకున్న ఆర్యవైశ్యులు శ్రీ వెంకన్న దేవాలయం ముఖ ద్వారం ఎదుట శ్రీ వాసవీ శ్రీ



కన్యకా పరమశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించిన అధికార పార్టీ నేతలు ఎస్. దొన్నుదొర,పెట్టెలి.దాసుబాబు మాట్లాడుతూ శ్రీ వాసవీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ముందడుగు వేసిన ఆర్యవైశ్యులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆర్యవైశ్యుల్లో పెద్దలైన కొల్లా.రమేష్ బాబు,రంగా,ప్రకాష్,వి.గుప్తా, తిరుపతిరావు, కొల్లా.ప్రసాద రావు, సర్వదేవుళ్ళు, గుణేష్ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వాసవీ శ్రీ కన్యకా పరమశ్వరి అమ్మవారి ఆలయాన్ని సుమారు 40 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తామన్నారు.ఆర్యవైశ్యులు స్వచ్ఛందంగా నూతన ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారని,దీంతో ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా దైవకార్యానికి పోగు చేసిన సొమ్మును అమ్మవారి ఆలయ నిర్మాణానికి వెచ్చిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దేవభక్తుల.వెంకట్రావు,పాడి చందు, కామేష్,పెదలబుడు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ నిర్మల,వర్తక సంఘం ప్రతినిధులు దునయా.గోవర్ధన్, బాలు,పంచాయతీ వార్డు మెంబర్లు త్రినాథ్,దామోదర్, శ్రీ వెంకన్న ఆలయ అర్చకుడు బాల గణేష్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన బాల బాలికల విద్యాభి వృద్ధికి కృషి

సీతంపేట, పార్వతీపురం మన్యం, జనవరి 31, మేజర్ న్యూస్:



తన ఉపాధ్యాయ వృత్తిలో 38ఏళ్లు గిరిజన బాల బాలికల విద్యాభి వృద్ధికి కృషి చేసి, ఎంతోమంది ఉన్నత చదువులు చదివి స్థిర పడ్డారని పొల్ల ఆశ్రమ పాఠశాలను తీర్చిదిద్ది ఆదర్శ ఉపాధ్యాయునిగా గుర్తింపు తెచ్చు కొన్నారని ఐటీడీఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. పొల్ల ఆశ్రమ పాఠశాల పిజి హెచ్ ఎం మీనక భాస్కరరావు పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం పొల్ల లో జరిగింది. తన జీవిత కాలాన్ని గిరిజన విద్యాకే పాటు పడ్డారని, ఇక శేషజీవితాన్ని తన కుటుంబ సభ్యులుతో గడపాలని పీఓ అకాక్షించారు. ఏపీఓ చిన్న బాబు మాట్లాడుతూ పదవీవిరమణ సభలా లేదని భాస్కరరావు వయస్సు చేస్తే పెళ్లి వేడుకలా ఉందని చమత్కరించారు. శ్రీకాకుళం, మన్యం జిల్లా డిడి లు అన్నదొర, క్రిష్ణ వేణిలు మాట్లాతు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమయ్యిందన్నారు. ఎంత స్థాయి కి వెళ్లిన మొదట అక్షరం నేర్పింది గురువేనని పలువురు వక్తలు ఉపాధ్యాయ ప్రధాన్యతను వివరించారు. భాస్కరరావు, రావణమ్మ దంపతులను దుస్సాలువులుతో సత్కారంచారు. డైప్యూటీ డి ఈ ఓ ప్రసన్న కుమార్, ఎన్ జి ఓ అధ్యక్షులు రంగాచార్యులు, హెచ్ ఎం (ఎక్స )లు సుబ్బారావు, శేషగిరి, భాస్కర్ రరావు, ఎక్స లెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ (ఎక్స )యుగంధర్, ఉమావాణి, శ్రావణి, చెంద్ర రావు,, సూరిబాబు, శారద,సుకుమార్, సుందర్ రావు, హెచ్ డబ్ల్యూ ఓ లు అమల, రాజారావు, శారద, శ్రీనివాస్, యుటి ఎఫ్ కృష్ణా రావు, రామ్మోహన్ రావు,ఎం ఈ ఓ లు ఆనంద రావు, సూర్య చెంద్ర రావు లుతో పాటు పలు ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు, ఎక్స పోలీస్ శాఖ అధికారి పి. లక్ష్మయ్య దంపతులు, భాస్కర్ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు ఎం రవికుమార్ కు హెచ్ ఎం భాద్యత లు అధికారులు అప్పగించారు.

## ఉద్యోగ విరమణ తప్పనిసరి

**- రోణంకి గోవిందరావు (ఐఏఎస్)**

సంతబబొమ్మాళి,జనవరి 31, మేజర్ న్యూస్ :

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పక ఉంటుందని అమరావతి సర్వే సెటిల్స్, భూ రికార్డుల శాఖ అదనపు సంచాలకులు రోణంకి గోవిందరావు అన్నారు. శుక్రవారం సీతానగరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన బొడ్డేపల్లి పాపారావు ఉద్యోగ విరమణ ఆత్మీయ సత్కార వేడుకకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి విరమణ షష్టిపూర్తి మహోత్సవం అనిర్వచనీయమైన ఈ దంపతుల శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అనునిత్యం ఆనందంగా సాగాలని పాపారావుకు శుభాకాంక్షలు తెలిపారు. పాపారావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ( హెమ్ ఎమ్ ) ఉద్యోగ విరమణ చెందడం విద్యార్థులకు గ్రామానికి తీరనిలోటు అని తెలుపుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని అన్నారు. పాపారావు దంపుతులకు శాలువాతో కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి కొనసాగించిన ప్రతి ఒక్కరు విద్యార్థులు గుండెల్లో చిరకాలం నిలిచే విధంగా విద్య బోధనలు చేసి వారి గుండెల్లో నిలవాలని ఆయన కోరారు. ప్రతీ ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుద కు పోరాడితే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయిని చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది పలువురు మాట్లాడుతూ పాపారావు అందించిన సేవలు మరో లేనివని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని పాపారావు బాధ్యతగా సేవలందించారన్నారు. సన్మాన గ్రహీత హాజరైన ఉపాధ్యాయులకు జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వన్ దన్ వికాస కేంద్రాల ద్వారా చింతపండు జీడిపిక్కలు కొనుగోలు చేయాలి

-వెలుగు (డి ఆర్ డి ఎ) ఇంచార్జ్ ఏపిడి వై సత్యం నాయుడు,

పాచిపెంట, జనవరి 31, మేజర్ న్యూస్:

వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా చింతపండు మరియు జీడిపిక్కలు కొనుగోలు చేయాలని పార్వతిపురం మన్యం జిల్లా వెలుగు (డి ఆర్ డి ఎ) ఇంచార్జ్ ఏపిడి వై సత్యం నాయుడు సూచించారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో శుక్రవారం సిసి లు మరియు వి ఓ ఏ లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ ఏపిడి వై సత్యం నాయుడు మాట్లాడుతూ ప్రధానంగా మండలంలో వన్ దన్ వికాస కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మండల సమైక్య సభ్యులు చింతపండు, జీడి పిక్కలు కొనుగోలు చేసి అభివృద్ధి పడాలని సూచించారు. అలాగే కొత్త అప్పులు గ్రామ ఐక్య సంఘాలకు మంజూరు చేయాలని, అప్పుల వసూళ్లు కూడా 100% జరగాలని అన్నారు. అప్పు వసూళ్లు వచ్చే నెల పదో తేదీలోగా కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శివుని నాయుడు మరియు డిపి ఎం అప్పారావు ల పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలతో పాడి రైతులకు ఎంతో మేలు

బాడంగి, జనవరి 31, మేజర్ న్యూస్:

పాడి రైతులంతా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అధిక పాడి ఉత్పత్తి అవుతుందని తద్వారా పాడి రైతులకు ఆర్థికంగా ఎంతో మేలని ఎంపీపీ భోగి గౌరీ అన్నారు శుక్రవారం కోడూరు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఆమె ప్రారంభించారు కోడూరు మరియు పిన్నవలస గ్రామాలలో లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు మండల పశు వైద్యాధికారి ఎం సతీష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలోనిర్వహించారు. పశు ఆరోగ్య శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు 264 పశువులకు మరియు 210 పశు వులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు చూడి తనిఖీలు చేశారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

